నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

చురక

ప్రాజెక్టుల జలాల పైన భిన్న మాటలు నిజాలో అబద్ధాలో నిలకడలేని బాటలు.

అధికార విపక్షాల్లో అగుపించని నిబద్ధత పొరపాట్లను దిద్దుకొని పయనించే పరిశుద్ధత

-వేల్పుల నారాయణ
9440433475

300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా

- ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) ఎన్నికలు సమీపిస్తున్న కేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో కీలక పథకాన్ని ప్రకటించింది. దేశ ప్రజలందికీ ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం నాడు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన' పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పథకానికి రూ. 75,000 కోట్లు ఖర్చు అవుతుందని, ప్రతి నెలా 300 యూనిట్లకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా దేశ వ్యాప్తంగా 1 కోటి ఇళ్లలో విద్యుత్ వెలుగులు నింపుతామని పేర్కొన్నారు.

హైదరాబాద్ బుధవారం 14-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:153 పేజీలు:6 వెల: రూ.1/-

బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతం..!

- కాంగ్రెస్ సర్కారుకు కేసీఆర్ హెచ్చరిక

నల్లగొండ : ఫిబ్రవరి 13: ప్రభుత్వాన్ని నడిపే చేతగాక మందిమీద బద్నాంపెట్టి బతుకుదామనుకుంటున్నారా? అట్లగాదు బిడ్డా జాగ్రత్తా..! బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతాం అంటూ అధికార కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరావు హెచ్చరించారు. ఛలో నల్లగొండ సభలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రం వచ్చాక కరెంటు తెచ్చాం. ఏడెనిమిది నెలల్లో కరెంటు బాగు చేసి ఏడాదిన్నర నుంచి 24గంటల కరెంటు రైతాంగానికి ఇచ్చాం. మీరంతా సంతోషంగా నడింట్లో పండుకొని పంటలు పండించారు. పాములు, తేళ్లు కరువంగా బాయిలకాడికి పోలే. కేసీఆర్ గవర్నమెంట్ పోంగనే కట్కేసినట్టే బంద్ అవుతుందా కరెంటు? నేను తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటు దానికి ఏం రోగం అయ్యింది.. మాయ రోగం వచ్చిందా? యాడపోయే కరెంటు' అంటూ మండిపడ్డారు.

దద్దమ్మల రాజ్యమైతే గట్లనే ఉంటది..

'దద్దమ్మల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. చాతగాని చవటల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. వాళ్లు ఉన్నంత మాత్రాన మనం నర్వస్ కావొద్దు. ఎక్కడికక్కడ మనం నిలదీయాలి. ఏమైందిరా బిడ్డ నా కరెంటు అని అడగాలి. ఇవాళ నేను ఒక మాట కుల్లకుల్లగా చెబుతున్న. మొన్నటిదాకా నడిచిన కరెంటు కాకుండా.. ఇదే మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో 4వేల మెగాపవర్ ప్లాంట్ కట్టినం జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో. 90శాతం పనులు పూర్తయ్యాయి. రెండుమూడు నెలలు తిప్పలుపడితే 4వేల మెగావాట్ల పవర్ వస్తుంది. రామగుండంలో ఆ నాడు మొదలుపెట్టిన ఎన్టీపీసీ 800 మెగావాట్ల పవర్ వచ్చింది. ఇంకో 800 మెగావాట్లు రాబోతున్నది. ఆ నాడు నడిపిన నాడు ఉన్నదాని కంటే 5600 మెగావాట్ల పవర్ కరెంటు ఎక్కువగ ఉండంగ కూడా.. వీళ్లకు ఏం రోగం పుట్టింది.. కరెంటు ఎందుకు ఇస్తలేరు ? ఎందుకు తిప్పలుపెడుతున్నరు ? బిడ్డా ఛలో నల్లగొండతోనే ఆపం. ఎక్కడ దొరికితే అక్కడ బజార్లలో నిలదీస్తాం' అని స్పష్టం చేశారు.

ప్రజలను ఇబ్బందుల పెడితే బజారులో నిలబెడతాం..

'ప్రజలను కరెంటుకు తిప్పలు పెట్టినా.. నీళ్లకు తిప్పలుపెట్టినా.. మంచినీళ్లకు తిప్పలు పెట్టినా ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలబెడతాం. మీకు గవర్నమెంట్ ఇచ్చారు. మాకు ప్రతిపక్షం బాధ్యత ఇచ్చారు. మిమ్మల్ని నిలదీసే బాధ్యత ఇచ్చారు తప్పా.. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తం తప్పా.. వదిలిపెడతాం అనేదాంట్లో ఉండొద్దు. ప్రజలకు అన్యాయం చేయొద్దు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా.. ఏ విధంగా బీఆర్ఎస్ గవర్నమెంట్ ఇచ్చిందో.. ఆ విధంగా కరెంటును పునరుద్ధరించాలి. ఆవిధంగా రాష్ట్ర రైతాంగానికి కరెంటు ఇవ్వాలి. కానీ వీళ్ల యవ్వారం ఎట్లున్నది ? చరిత్రలో ఎన్నడూ లేదు. అసెంబ్లీలో జనరేటర్ పెట్టారు వీళ్ల తెలివికి. మొన్న మనోళ్లు మీటింగ్‌లో తిరుగుతుంటే.. ఒక్క మీటింగ్‌లో మాట్లాడుతుంటే ఏడుమాట్లు పోతది కరెంటు. నల్లగొండలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతుంటే ఏడుసార్లు కరెంటు పోతది. ఏం మాయరోగమచ్చింది. మీకు తెలివి లేక.. నడపరాక.. చేతగాక ఇవాళ మందిమీద బద్నాం పెట్టి బతుకుదామనుకుంటున్నరా? అట్లగాదు బిడ్డా జాగ్రత్త బతుకనివ్వం. వెంటపడుతం. వేటాడుతం' అని హెచ్చరించారు.

రైతులు చెప్పులు ఎలా ఉంటాయో తెలుసా...

" రైతులను చెప్పుతో కొడుతావా.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా.. ఎన్ని గుండెల్రా మీకు అని కేసీఆర్ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి మేం చేసిన కాడికి చేశాం. ఫలితం చూశాం. ఒకనాడు ఏడ్సిన తెలంగాణ.. నేడు మూడు కోట్ల టన్నుల వడ్లు పండించింది. రైతుబంధు ఇవ్వడానికి కూడా చేతనైత లేదు. ఇంత దద్దమ్మలా.. రైతుబందు కూడా ఇవ్వరా.. అన్నదాతలను పట్టుకుని రైతుబంధు అడిగినోన్ని చెప్పుతో కొట్టమంటావా.. ఎన్ని గుండెల్రా మీకు.. ఎట్ల మాట్లాడుతారు.. కండకావరమా.. కండ్ల నెత్తికి వచ్చినాయా.. ప్రజలను అలా అనొచ్చా.. ఒక్క మాట చెబుతున్నా జాగ్రత్త.. నోటి దరుసుతో మాట్లాడేటోళ్లరా? చెప్పులు పంటలు పండించే రైతులకు కూడా ఉంటాయి. రైతుల చెప్పులు ఎట్ల ఉంటయి.. బందోబస్తుగా ఉంటాయి.. గట్టిగా ఉంటయి.. ఒక్కటే చెప్పు దెబ్బతో మూడు పళ్లు ఊసిపోతాయి. దానికోసమేనా మీరు అడిగేది. ఇది మర్యాదనా.. గౌరవమా.. ప్రజలను గౌరవించే పద్ధతా.. చేతకాకపోతే జర తర్వాత ఇస్తా.. లేదంటే మాకు చేయొస్తే లేదు అని చెప్పాలి. కానీ అడిగినోని చెప్పుతో కొట్టాలి అని అంటారా.. అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

కేసీఆర్‌నే తిరగనివ్వరా..

కేసీఆర్ చలో నల్లగొండ అంటే కేసీఆర్‌ను తిరగనివ్వం అని అంటరు. ఇంత మొగోళ్లా.. కేసీఆర్‌ను తిరగనివ్వరంట.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా..ఏం చేస్తరు చంపేస్తరా.. దా.. చంపుతావా ఏపాటి చంపుతావో దా.. కేసీఆర్‌ను చంపి మీరు ఉంటారా.. ఇది పద్ధతా.. ప్రతిపక్ష పార్టీ తప్పకుండా ప్రజల తరపున వస్తది. ప్రజల మధ్య అడుగుతది. మీకు దమ్ముంటే మేం చేసిన దానికంటే మంచిగా చేసి చూపియ్. కరెంట్ మంచిగా ఇచ్చి చూపియ్.. ఆగమాగం కావొద్దు. పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేయాలి. దాని గురించి మాటలేదు. ఖమ్మంలో సీతారామ పూర్తి చేయాలి. దాని గురించి ముచ్చట లేదు. గురుకులాలు ఎక్కువ పెట్టాలి.. ఆ ముచ్చట లేదు. కరెంట్ మంచిగా ఇవ్వాలి.. ఆ ముచ్చట లేదు. ఇవన్నీ మాయం చేసి బలాదూర్‌గా తిరుగుదాం అనుకుంటున్నారా.. తిరగనివ్వం జాగ్రత్త అని చెబుతున్నాం. తప్పక నిలదీస్తాం. ఎండగడుతాం" అని కేసీఆర్ హెచ్చరించారు.

లక్షల కోట్లు ఖర్చుచేసి ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని ఘనుడు కెసిఆర్ - రేవంత్ రెడ్డి

మేడిగడ్డ , ఫిబ్రవరి 13:కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టినా లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని, కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చినట్లు చెప్పారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ సందర్శన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రతిపాదించిన డిజైన్? ప్రకారం పూర్తి కావాలంటే ఇంకా 2 లక్షల కోట్లు అవసరమవుతుందన్నారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం .. కనీసం లక్ష ఎకరాలకు నీరివ్వలేదన్నారు. కోటి ఎకరాలకు నీరిచ్చానని కేసీఆర్? పదే పదే అబద్ధాలు చెప్పారన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే మేడిగడ్డ ప్రాజెక్ట్? కుంగిందన్నారు. గత ప్రాజెక్ట్? లు నిర్వహణ లోపం వల్ల కుంగిపోయిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ అక్కరకు రాకుండా పోయిందని ఆరోపించారు.

రూ.94 వేల కోట్లు ఖర్చు చేసి నీళ్లు ఇచ్చింది 98, 570 ఎకరాలకు మాత్రమేనని అన్నారు.. కేవలం కరెంటు బిల్లులే ప్రతీ ఏటా రూ.10, 500 కోట్లు ఖర్చవుతోందని రేవంత్ వివరించారు. ప్రతీ ఏటా బ్యాంకు రుణాలు, ఇతరత్రా చెల్లింపులకు రూ.25వేల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి కెసిఆర్ తీసుకొచ్చారని మండిపడ్డారు.

కాళేశ్వరంపై ఇప్పటి వరకు అబద్ధపు ప్రచారాలతో కేసీఆర్ కాలం గడిపారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లోనే ఈ బ్యారేజీకి ముప్పు ఉందని అధికారులు ఎల్ఐటీకి లేఖ రాశారని గుర్తు చేశారు. నమన్యను పరిష్కరించకుండా ముందుకు వెళ్లడం వల్లే బ్యారేజీకి ఈ పరిస్థితి తలెత్తిందని ,ఇది పూర్తిగా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనంటూ ఆరోపించారు..మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ను ఒకే రకమైన టెక్నాలజీతో నిర్మించారని, ఈ మూడు బ్యారేజీల్లో ఎక్కడా నీళ్లు లేవని అన్నారు.

నీళ్లు నింపితే కానీ భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాబోతున్నాయో తెలియని పరిస్థితి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సమస్య అవుతుందనే ఈ బ్యారేజీల్లో నీళ్లు లేకుండా చేశారని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీపై ఇంఛార్జ్ చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని, ఈ ప్రాజెక్ట్ నాణ్యత లోపంతో కట్టడం వల్ల, సరైన మెయిన్ట్ నెన్స్ చేయకపోవడం వల్లే ఇప్పుడు ఇది నిరూపయోగంగా మారిందంటూ రేవంత్ వివరించారు.. లక్షల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఏకరాకి నీళ్లు ఇవ్వని కెసిఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. మేడిగడ్డ కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగా అందరిపైనా చర్యలు తీసుకుంటామని, ఎంత పెద్ద వాళ్లనైనా జైలుకు పంపడం ఖాయమన్నారు..

పాతబస్తీలో ఐటీ అధికారులు సోదాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కింగ్స్ ప్యాలెస్ యజమాని షానవాజ్ ఇంట్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కాగా మంగళవారం ఉదయం నుంచి ఈ ఐటీ సోదాలు జరుగుతున్నాయి. గతంలో ఐటీ సోదాలు జరిగిన సమయంలో షానవాజ్ దుబాయ్ వెళ్లిపోయాడు. అయితే, షానవాజ్‌ను దుబాయ్ నుంచి తీసుకొచ్చిన అధికారులు ప్రస్తుతం సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయపు పన్ను కట్టకుండా తప్పించుకున్నారన్న సమాచారంతోనే ఈ సోదాలను ఐటీ ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు.

రైతులు చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం ఉద్రిక్తత

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్‌కు రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ముందుగా పోలీసులు వచ్చినవాళ్లను వచ్చినట్టే అరెస్ట్ చేసి స్టేషన్‌లకు తరలించారు.కానీ, కాసేపటికే రైతుల సంఖ్య పెద్ద ఎత్తున పెరగడంతో అరెస్టులు సాధ్యం కాలేదు. వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో ఆందోళనకారులు తలోదిక్కు పరుగులు తీశారు. అక్కడి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది.

రైతుల దుస్థితికి కాంగ్రెస్ కారణం

అన్నదాతలు ఏ పార్టీకి అనుకూలం కాదన్న రైతు సంఘం నేత

ఇది కేవలం అన్నదాతల సమస్య కాదు..

140 కోట్ల దేశ పౌరులందరి సమస్య

తమ ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు ఉందన్న వార్తలను పంజాబ్ కిసాన్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పాంధర్ తోసిపుచ్చారు. బీజేపీ తరహాలోనే కాంగ్రెస్ సైతం రైతాంగ దుస్థితికి బాధ్యత వహిస్తుందని స్పష్టం చేశారు. సాగు చట్టాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, రైతులు ఏ పార్టీ పట్ల సానుకూలంగా లేరని అన్నారు. రైతులు చేపట్టిన ఛలో ఢిల్లీ కోసం మంగళవారం దేశ రాజధానికి బయలుదేరుతూ సర్వన్ సింగ్ మీడియాతో మాట్లాడారు.తాము రైతుల గళం వినిస్తామని, తాము సీపీఐ, సీపీఎం సహా ఏ పార్టీ పక్షం కాదని, తాము రైతులు, రైతు కూలీలమని తమ డిమాండ్లపై పోరుబాట పట్టామని సింగ్ స్పష్టం చేశారు. ఇది కేవలం అన్నదాతల సమస్య కాదని, జర్నలిస్టులు, ఎన్ఆర్ఐలు, మేధావులు సహా 140 కోట్ల దేశ పౌరులందరిదీ ఈ ఉద్యమమని పేర్కొన్నారు.రైతుల నిరసనలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, చర్చలకు తాము సిద్ధమేనని, ప్రభుత్వం చర్చలకు సిద్ధమైతే ఏ క్షణమైనా చర్చించవచ్చని, అయితే తమ నిరసనలను జాప్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన ఆరోపించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని తాము కోరుతుండగా, దీనిపై కమిటీ వేస్తామని కేంద్ర మంత్రి చెబుతున్నారని అన్నారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో హరియాణ, పంజాబ్ రాష్ట్రాల్లోని గ్రామాల్లో ప్రజలను పోలీసులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అనకొండ కంటే పెద్ద కుంభకోణం కాళేశ్వరం - మంత్రి ఉత్తమ్

మేడిగడ్డ , ఫిబ్రవరి 13: కాళేశ్వరం లాంటి కుంభకోణం ప్రపంచంలో మరొకటి ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్ట్ ను మార్చి కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దండుకున్నారని ఆరోపించారు.. కేసీఆర్ చేసిన పనులు చూసి తుగ్లక్ కూడా సిగ్గుపడుతారని అన్నారు. 14 టీఎంసీల నీటిని నిల్వ చేసి ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించారని మంత్రి అన్నారు. ప్రాజెక్ట్ డ్యామేజ్ పై కేసీఆర్.. ఇంతవరకు మాట్లాడలేదన్నారు. నాలుగేళ్లుగా ప్రాజెక్ట్‌ల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బ్యారేజ్ లో కొన్ని నీళ్లు ఉంటేనే 18 వ పిల్లర్ నుంచి నీళ్లు ఉబికి వస్తున్నాయన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా నిర్మాణంలో లోపం ఉందని నివేదిక ఇచ్చిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్? విషయంలో గత ప్రభుత్వం చేసిన అక్రమాలను విచారణ జరిపిస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పనితీరులో వైఫల్యం చెందిందన్నారు. బాధ్యులందరిపైనా చర్యలు చేపడతామని ఆయన తేల్చి చెప్పారు..

తప్పు చేశారు కాబట్టే.. మోహం చాటేశారు - మంత్రి దుద్దిళ్ల

మేడిగడ్డ , ఫిబ్రవరి 13: గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని మండిపడ్డారుమంత్రి శ్రీధర్ బాబు. తప్పు జరిగింది కాబట్టే బీఆర్ఎస్ నేతలను ఆహ్వానించినా మొహం చాటేశారని ఎద్దేవా చేశారు. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనే రాలేదని సెటైర్ వేశారు. అవినీతితో కట్టిన కాళేశ్వరం కాబట్టే కుప్పకూలిందని, దానితో పాటు కెసిఆర్ ప్రభుత్వం కూడా పోయిందని అన్నారు..మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైల్‌లో ఎన్నో లోపాలు ఉన్నాయని అన్నారు. డిజైల్ లోపాల గురించి ఆనాడే తాను కేసీఆర్‌కు చెప్పానని గుర్తుచేశారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ ప్రధానమైనదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీలో నీరు నిలుస్తేనే ఎక్కడికైనా ఎత్తిపోసేది అని అన్నారు. కానీ, ప్రస్తుతం ఇక్కడ నీరు నిలిచే పరిస్థితి లేదని తెలిపారు. మిగతా జలాశయాలకు నీటిని ఎలా ఎత్తిపోస్తారు? అని ప్రశ్నించారు.

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కేంద్ర మంత్రి అర్జున్ ముండా

న్యూ డిల్లీ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వేలాది మంది రైతులు ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. కేంద్రమంత్రులతో అర్ధరాత్రి జరిగిన సమావేశం అసంపూర్తిగా మారడంతో పంజాబ్ నుంచి పెద్ద సంఖ్యలో రైతులు టెంట్లు, వంట సామగ్రి, ఇతర వస్తువులతో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ ముండా స్పందించారు. ఈ విషయంలో సంప్రదింపులు అవసరమని, ఇందుకోసం రాష్ట్రాలతో మాట్లాడాలన్నారు. చర్చలకు, పరిష్కారాలను కనుగొనేందుకు తమకు ఓ వేదిక అవసరమన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని, రైతు సంఘాలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.వాతావరణాన్ని చెడగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వానికి సమాచారం అందిందని.. దాన్ని నివారించాలని రైతులకు చెప్పాలనుకుంటున్నానన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. కొన్ని అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. తాము కొన్ని సమస్యలకు పరిష్కారాలను వెతుకుతున్నామన్నారు. అయితే, గతంలో వ్యవసాయ చట్టాలను తీసుకురాగా ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేంద్రం చట్టాలను వెనక్కి తీసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చింది. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు సమస్యల పరిష్కరించాని కి ముందుకురాకపోవడంతో మరోసారి సంయుక్త కిసాన్ మోర్చా మరోసారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చింది.రైతులు కనీస మద్దతు ధర (ఓఖ) చట్టంతోపాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు, రైతు, వ్యవసాయ కూలీలకు పెన్షన్, రుణమాఫీ, పోలీసులు నమోదు చేసిన కేసులు ఉపసంహరణ, లఖింపూర్ ఖేరి ఘటనలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎస్‌కేఎం డిమాండ్ చేస్తున్నది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం రైతుల ప్రతినిధులతో భేటీ అయ్యారు. రైతుల డిమాండ్లపై జరిగిన ఈ సమావేశం అసంపూర్తిగానే ముగిసింది. మరో వైపు సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు అంబాలా-శంభు, ఖనౌరీ-జింద్, దబ్వాలి సరిహద్దుల నుంచి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు.

నేటి కందం- నేటికి అందం

అలవోకగ నవలీలగ
నలవాటుగ రసకవితల నాలాపింపం
గల శక్తి నిడగ గొలుతును
పలుకుల తల్లిని వసంత పంచమి వేళన్

(14-2-24 వసంత పంచమి)

-రాధశ్రీ
సెల్:9494481210

శాంతి భద్రతల సమస్యగా మారుతున్న ప్రేమికుల దినోత్సవం

(14 ఫిబ్రవరి "ప్రేమికుల దినం లేదా వాలంటైన్స్ డే" సందర్భంగా)

యూఎస్, కెనడా, మెక్సికో, యూకె, డెన్మార్క్, ఇటలీ లాంటి అనేక పాశ్చాత్య దేశాలు ప్రతి ఏట ఫిబ్రవరి 14 రోజున 'ప్రేమికుల దినోత్సవం లేదా వాలంటైన్స్ డే'ను ఘనంగా పాటించడం ఆనవాయితీగా మారింది. పాశ్చాత్య దేశాల ప్రభావంతో భారత యువతీయువకులు కూడా 'వాలంటైన్స్ డే'ను ప్రేమికుల దినంగా జరుపుకోవడం ఇటీవల పెరిగింది. భారత సనాతన ధర్మాన్ని నమ్ముతున్న భారతీయులు పాశ్చాత్య సంస్కృతి ఇమిడి ఉన్న ప్రేమికుల దినాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శించడం కూడా వాలంటైన్స్ డే రోజున చూస్తున్నాం. క్రైస్తవ, సాంస్కృతిక, వాణిజ్య, శృంగార ఆచారంగా జరుపుకునే వాలంటైన్స్ డే రోజున ప్రేమికులు ఒకరినొకరు తమ తమ మనసులోని భావాలను వ్యక్తం చేసుకోవడం, ప్రేమికులు గ్రీటింగ్ కార్డులు పంచుకోవడం ఆచారంగా వస్తున్నది. ఇదే రోజున పాశ్చాత్య దేశాల్లో 60 లక్షల మందికి పైగా ప్రేమికులు నిశ్చితార్థం చేసుకుంటున్నారు. ప్రపోజ్ చేయడానికి వాలంటైన్ డే రోజు సరైనదని 40 శాతం మంది అబ్బాయిలు/అమ్మాయిలు అభిప్రాయపడుతున్నారు.

ఉరిశిక్షతో చనిపోయిన వాలంటైన్:

ప్రేమికుల దినం ఆవిర్భావానికి కారణమైన సేయింట్ వాలంటైన్ అనబడే ప్రవక్త క్రీస్తు శకం 270లో రోమ్ దేశంలో యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం లాంటి కార్యాలను చేసే వారు. రోమ్ దేశ చక్రవర్తి కూతురు క్లాడియస్ అనే అమ్మాయి వాలంటైన్ అభిమానిగా మారడంతో చక్రవర్తికి భయం కలిగి ప్రేమ పేరుతో యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడనే నెపంతో మరణ శిక్ష విధించి 14 ఫిబ్రవరిన ఉరి తీయడం జరిగింది.

ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి 'పోప్ గెలాసియన్స్' చొరవతో వాలంటైన్ చవి పోయిన రోజును 'వాలంటైన్ డే'గా ప్రకటించడంతో "ప్రేమికుల దినోత్సవం" ఉద్భవించింది. నాటి నుంచి ప్రేమికుల దినం ఖండాంతరాలు దాటుతూ ప్రేమికులకు పర్వదినంగా మారడం, భారత్ లాంటి దేశాలకు కూడా వ్యాపించడం, క్రమంగా పెరగడం జరిగి పోయింది. ప్రేమికుల దినోత్సవం వేదికగా ప్రేమికులు తమకు ఇష్టమైన కానుకలను ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా మారింది.

ఏడు రోజుల పండుగ:

పాశ్చాత్య పోకడలను వ్యతిరేకించే భారతీయ సమూహాలు 'వాలంటైన్స్ డే'ను వ్యతిరేకించడం, శాంతి భద్రతల సమస్యగా మారడం చూస్తూనే ఉన్నాం.

దేశదేశాల్లో వాలంటైన్స్ డేను వేరు వేరు పద్ధతుల్లో నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. కొన్ని దేశాల్లో వాలంటైన్స్ డేను 7 రోజులు పండుగ వలె (07 – 14 ఫిబ్రవరి) జరుపుకోవడం గమనార్హం. 07 ఫిబ్రవరి 'రోజ్ డే', తర్వాత రోజుల్లో 'ప్రపోజ్ డే', 'చాక్లెట్ డే', 'ప్రామిస్ డే', 'హగ్ డే', 'కిస్ డే', చివరి రోజు 14 ఫిబ్రవరిన 'వాలంటైన్స్ డే' జరుపుకోవడం ఆచారంగా కొనసాగుతున్నది. భారత్‌లో వాలంటైన్స్ డేను వ్యతిరేకించే భజరంగ్ దళ్/విహెచ్‌పి/ఏబివిపీ/శ్రీరామ్ సేన/శివసేన కార్యకర్తలు ఆ రోజున ప్రేమికులు బహిరంగ ప్రదేశాల్లో కనిపిస్తే ఆ జంటకు పెళ్లి కూడా చేయడానికి పూనుకోవడం చూసాం.

మన భారతీయ సంస్కృతులను పాటించే పౌరులు సహజంగానే పాశ్చాత్య పోకడలను వ్యతిరేకించడం, ప్రేమికులు వెంటనే పెళ్లి చేసుకోవాలని, బజార్లలో ప్రేమికులమంటూ అశ్లీల ప్రవర్తనలతో తిగరవద్దని కోరడం సముచితంగానే తోస్తున్నది.

బలమైన కుటుంబ వ్యవస్థలున్న భారత్‌లో పెళ్లి సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉన్నాయని, మన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా వివాహ వ్యవస్థలను గౌరవించి ప్రపంచానికి మనమే ఓ దారి దీపంగా నిలవాలని కోరుకోవడం సముచితంగానే ఉన్నది.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత్ కళా మండపం ఆడిటోరియం నిర్మాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 13: హైదరాబాద్ లో సంగీత నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రాన్ని(దక్షిణ భారత సాంస్కృతిక కేంద్రం) మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ ఎం.వెంకయ్యనాయుడు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి , ప్రారంభించారు. ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మించనున్న భరత కళా మండపం ఆడిటోరియానికి నిర్మాణానికి శంకుసాపన చేశారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీమతి పి.సుశీల, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

సంగీత నాటక అకాడమీ కి దక్షిణ భారతదేశంలో ఇప్పటివరకు ప్రాంతీయ కేంద్రం లేదు. ఇంఫాల్ లో మణిపూర్ డాన్స్ అకాడమీ, కథక్ కేంద్రం , సెంటర్ ఫర్ కుటియాట్టం, సత్రియా సెంటర్ వంటి అనేక సంస్థలు సంగీత నాటక అకాడమీ పరిధిలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు దీనికి పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం లేదు. ఈ లోటును దక్షిణ భారత సాంస్కృతిక కేంద్రం పూరిస్తుంది. , సంగీతం, జానపద, గిరిజన కళలు, నాటకరంగం, తోలుబొమ్మలాట లాంటి కళలపై పరిశోధన, డాక్యుమెంటేషన్ ను ప్రోత్సహించడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అత్యాధునిక ప్రాంతీయ కేంద్రంగా, రాష్ట్ర సాంస్కృతిక వికాసానికి దోహదపడే ప్రముఖ సాంస్కృతిక కేంద్రంగా ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నారు.

ఈ సందర్భంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ "గత పదేళ్లుగా దేశ వారసత్వ సంపదను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకారంతో తెలుగు రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వానికి పెద్ద పీట లభించింది." అని అన్నారు. "రామప్ప దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు ఇచ్చింది., వేయిస్తంభాల ఆలయం కల్యాణ మండపాన్ని పునరుద్ధరించడం జరిగింది, సాంస్కృతిక వారసత్వ సంపద కేంద్రాల పరిరక్షణ, పునరుద్ధరణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు అమలు చేస్తుంది" అని శ్రీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

భారత దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం కృషి చేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ని శ్రీ వెంకయ్య నాయుడు అభినందించారు. " దేశ సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ప్రధాని చేస్తున్న కృషిని దేశం అభినందిస్తుంది'' అని వెంకయ్యనాయుడు అన్నారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో మాతృభాష పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మాతృభాషను మరింత ప్రోత్సహిస్తూ పరిరక్షిస్తున్నారన్నారని శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు.

ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన 2024 పద్మశ్రీ అవార్డు గ్రహీతలను సన్మానించారు. బుర్రా వీణ సంప్రదాయాన్ని కొనసాగించి, పరిరక్షిస్తున్న శ్రీ దాసరి కొండప్ప, బంజారా భాషలోకి భగవద్గీతను అనువదించిన శ్రీ కేతావత్ సోమలాల్, చిందు యక్షగానం నృత్య కళాకారులు శ్రీ గడ్డం సమ్మయ్య, హరికథ రంగానికి సేవలు అందించిన శ్రీమతి ఉమామహేశ్వరి, తెలంగాణలోని వివిధ దేవాలయాల్లో శిల్ప కళ, కళలకు చేసిన కృషికి శ్రీ వేలు ఆనందాచార్యులను , కార్యక్రమంలో సన్మానించారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు విచారణ 14కు వాయిదా..

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సిఫారసు చేస్తూ గవర్నర్‌కు నామినేట్ చేసింది. అయితే, ఆ ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించిన విషయం విధితమే. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయగా.. గవర్నర్ ఆమోదించారు.అయితే, దాసో శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణ ఇద్దరు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేశారంటూ గత ప్రభుత్వం ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించారు. అప్పటి ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వాదించారు. ఆ పిటిషిన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ మరోసారి హైకోర్టు తలుపుతట్టారు.పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా హైకోర్టులో సోమవారం వాదనలు కొనసాగాయి. కోదండరాం, అమీర్ అలీఖాన్ వాదనలు వినిపించగా.. హైకోర్టు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

సైబర్ నేరాల కట్టడికి అవగాహనే ముఖ్యం

–మాదక ద్రవ్యాలు వినియోగించి, జీవితాలు పాడు చేసుకోవద్దు.

–మహిళల భద్రతే మా ప్రథమ కర్తవ్యం.

సంగారెడ్డి, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి):జహీరాబాద్ సబ్–డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్, విద్యార్థిని, విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యమన్నారు. అత్యాశకు పోయి అనవసరంగా సైబర్ నేరాల బారిన పడవద్దని విద్యార్థులకు సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా, వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 48 గంటలలోపు 1930 కు కాల్ చేయడం గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in)పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.

మాదక ద్రవ్యాలు వినియోగం గురించి మాట్లాడుతూ.. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత వారి అందమైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలను వినియోగించడం మన దేశంలో నిషేదించడం జరిగిందని, గంజాయి పండించిన, రవాణా చేసిన, అమ్మిన, సేవించిన వారిని చట్ట రిత్య కఠినంగా శిక్షించడం జరుగుతుందని, మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, కళాశాల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో జిల్లా పోలీసులకు సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు సూచించారు.

ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్స్ సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులెవరైన డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, ్.ఒ.లు, జహీరాబాద్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడపాలని సూచించారు. తల్లిదండ్రులు మీ పైన మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశయాలను వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు.

అనంతరం పోక్సో కేసుల గురించి వివరిస్తూ సెక్సువల్ నేరాల నుండి మైనర్లను కాపాడేందుకే ఈ పోక్సో చట్టం అమలులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలలోపు యువతి యువకులు మైనర్లుగా పరిగణించబడతారన్నారు. యుక్త వయస్సులో ప్రతిదీ అందంగా కనిపిస్తుందని, అలాంటి ఆకర్షణలకు గురై యువత జీవిత లక్ష్యాలను మరిచి, ప్రేమ, రిలేషన్ షిప్ అని చెడు అలవాట్లకు గురి అవుతున్నారు. జీవితంలో మంచి గోల్స్ పెట్టుకొని వాటిని సాకారం చేసుకొనే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు. ఎస్పీ.డా. పి. అశోక్, రఘు, డియస్పి జహీరాబాద్, రఘు, డియస్పి సైబర్ సెల్, రవి ఇన్స్పెక్టర్ జహీరాబాద్ టౌన్, వెంకటేశ్, ఇన్స్పెక్టర్ జహీరాబాద్ రూరల్, శివలింగం ఇన్స్పెక్టర్, విజయ్ కృష్ణ ఇన్స్పెక్టర్ ఐ.టీ. సెల్, జహీరాబాద్ సబ్–డివిజన్ యస్.హెచ

బండి సంజయ్.. గాలిమాటలు కాదు.. నిజమేంటో నిరూపించు.. వినోద్

కరీంనగర్, ఫిబ్రవరి 13:మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎల్అండ్ టీ సంస్థ కరీంనగర్ మాజీ ఎంపీ బెదిరించడంతో అతడి బంధువులకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారని, సబ్ కాంట్రాక్టు పనులు చేసిన వారిని అరెస్టు చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గాలిమాటలు మాట్లాడుతున్నారని? గిసొంటి సోయిలేని మాటలు మానుకుని అసలు నిజాలేంటో బండి సంజయ్ నిరూపించాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ? ఎంపీ హోదాలో ఉండి బండి సంజయ్ మతిలేని మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎంపీ హోదాలో ఉన్న వ్యక్తి ప్రతి మాటకు ఒక పద్ధతి ఉంటుందని, కానీ బండి సంజయ్ ఇలా అడ్డగోలుగా గాలిమాటలు మాట్లాడితే ప్రజలు పట్టించుకోరని పేర్కొన్నారు.

బండి సంజయ్ ని సూటిగా అడుగుతున్న ఎల్ అండ్ టీ సంస్థ మేడిగడ్డ సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చిందో తెలిస్తే పేరు బయట పెట్టాలని, అసలు మాజీ ఎంపీ ఎవరో, అతడి బంధువులు ఎవరో చెప్పాలని, బండి సంజయ్ ఎవరిని అన్నారో చెప్పాలని అన్నారు. బండి సంజయ్ కి ధైర్యం లేదు? ఆరోపణలు చేస్తే ధైర్యంగా నిజాలు చెప్పాలని పేర్కొన్నారు. తాను 2014-2019 వరకు ఎంపీగా ఉన్నానని, అంతకు ముందు పొన్నం ప్రభాకర్, కేసీఆర్, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎల్.రమణ లు ఎంపీలుగా ఉన్నారని, ఇందులో ఎవరి బంధువులకు మేడిగడ్డ బ్యారేజ్ సబ్ కాంట్రాక్టు ఇచ్చారో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. బండి సంజయ్ ఎల్అండ్ టి సంస్థ సబ్ కాంట్రాక్టు ఇచ్చిందా లేదా అనే విషయాన్ని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని అడిగి బయట పెట్టాలన్నారు.

ఎంపీగా గెలిచి ఐదేళ్లు అవుతున్నా.. బండి సంజయ్ కి ఐదేళ్లలో ప్రజలు గుర్తుకు రాలేదని ఇప్పుడు ఎన్నికలు రాగానే మళ్లీ బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వచ్చారని, ఐదేళ్లలో కొత్త నిధులు తేలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం, హరితహారం, నేషనల్ హెల్త్ మిషన్, వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా నిధులు ఇస్తుందని, అవన్నీ తన నిధులేనని బండి సంజయ్ చెప్పడం ఏంటన్నారు. ఎంపీగా ఐదేళ్లలో బండి సంజయ్ ఏం సాధించారో చెప్పాలని, అభివృద్ధికి నిధులు తేవడం చేతకాక బండి సంజయ్ గెలికి కయ్యం పెట్టుకుంటున్నారన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయమని గ్రహించి బండి సంజయ్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

తాను 2014-2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి వందల సంఖ్యలో లేఖలు రాయడం జరిగిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టర్ ఎవరనేది బండి సంజయ్ చెప్పకుంటే నిరాధారమైన ఆరోపణలు మాట్లాడినట్లు గ్రహించి బండి సంజయ్ తప్పును అర్థం చేసుకుని పాదయాత్ర రద్దు చేసుకుని వెళ్లిపోవాలన్నారు. బండి సంజయ్ పచ్చి అబద్దాలు చెబుతూ, ప్రజల్లో అలజడి సృష్టించాలని చూస్తున్నారని..ఇవి బీజేపీ సిద్దాంతాలా తఆను ఎంపీగా 2019లో ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే ఉన్నాననికానీ బండి సంజయ్ ఎంపీగా గెలిచి ఏనాడైనా ప్రజా సమస్యలపై సంధించారా గ్రామాల్లోకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బండి సంజయ్ ఎప్పుడు మతం ముసుగులో రాజకీయం చేస్తూ కుల, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట సీతారామాలయం గుడుల అభివృద్ధి కోసం బండి సంజయ్ నయాపైసా నిధులు తేలేదన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాలను సాధించలేకపోయాడన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన విషయంలో జ్యుడిషియల్ విచారణ జరిపితే అభ్యంతరం లేదని, బీఆర్ఎస్ పార్టీ గతంలోనే చెప్పడం జరిగిందని అన్నారు. విచారణతో పాటు సమస్య ఎలా పరిష్కరించాలో చెప్పాలన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్ లో సాగు నీళ్ల కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే వెంటనే మేడిగడ్డ నుంచి నీళ్లను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పవర్‌కు ఫుల్ డిమాండ్.. భారీగా విద్యుత్ వాడకం

హైదరాబాద్, ఫిబ్రవరి 13: మండుతున్న ఎండలతో గ్రేటర్‌లో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచే రికార్డు స్థాయిలో ఎండల తీవ్రత ఉండడంతో అదే స్థాయిలో కరెంటు వినియోగం పెరుగుతోంది. ఈ నెల 8న 65 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని అధికారులు తెలిపారు. అదే సమయంలో గతేడాది ఫిబ్రవరిలో 55 మిలియన్ యూనిట్లకు మించలేదన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రికార్డు స్థాయిలో ఉందని, ఇలానే ఉంటే 70 మిలియన్ యూనిట్లు దాటే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 13: గతేడాది ఏప్రిల్–మే నెలల్లో అత్యధికంగా 80 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైతే ఈసారి మాత్రం మార్చి, ఏప్రిల్ నెలల్లో దాన్ని అధిగమించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరగడానికి ఎండల తీవ్రతకు తోడు కొత్త కనెక్షన్లు కూడా మరో కారణమన్నారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో కొత్త ఇండ్ల నిర్మాణాలతో పాటు భారీ హౌసింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు పెరుగుతుండడంతో విద్యుత్ డిమాండు వేసవి సీజన్‌లో అత్యధికంగా నమోదవుతున్నదని తెలిపారు. డిమాండుకు అనుగుణంగానే సరఫరా చేసేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ క్షేత్ర స్థాయిలో వేసవి కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రేపటి నుంచి పవన్ కల్యాణ్ ఎన్నికల శంఖరావం

అమరావతి, ఫిబ్రవరి 13: ఏపీలో పట్టు పెంచుకుని, విజయమే లక్ష్యంగా జనసేన తహతహలాడుతోంది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ రెడీ అయ్యారు. ఇప్పటికే టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయి. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చివరి దశలో ఉంది. చంద్రబాబు, లోకేశ్ జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. కాగా, జనసేన అధినేత పవన్ కూడా ప్రచార రంగంలో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు పవన్ కోసం ప్రత్యేక హెలికాప్టర్ సిద్ధం అయ్యింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రచారం చేపట్టనున్నట్టు తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం అనువైన ప్రదేశాలను ఇప్పటికే పార్టీ వర్గాలు గుర్తించాయి. హెలిపాడ్ నిర్మాణాల అనుమతుల కోసం జనసేన తరపున సంబంధిత అధికారులకు లేఖలు వెళ్లాయి. అనుమతుల అధారంగా ప్రతీ నియోజకవర్గంలో పవన్ పర్యటన ఉండేలా ప్లాన్ చేస్తున్నారు.

ప్రతి జిల్లాలోనూ మూడు సార్లు పర్యటన

ప్రతి జిల్లాకు మూడు సార్లు వెళ్లాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు. మొదటి పర్యటనలో జిల్లా ముఖ్యనేతలతో సమీక్షలు, రెండు, మూడు పర్యటనల్లో జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సభల్లో పాల్గొనేలా పవన్ షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు.

రేపటి నుంచే పవన్ పర్యటన ..

రేపటి నుంచి పవన్ గోదావరి జిల్లాల్లో మొదటి పర్యటన ప్రారంభించనున్నారు. నాలుగు రోజులు పాటు గోదావరి జిల్లాల్లో ముఖ్యనేతలతో సమీక్షల్లో పాల్గొంటారు. రేపు భీమవరంలో పశ్చిమ గోదావరి జిల్లా నాయకులతో, 15న గురువారం అమలాపురంలో జిల్లా ముఖ్యనేతలతో, 16వ తేదీన కాకినాడలో మరోసారి పవన్ సమీక్షలు చేయనున్నారు. ఈనెల 17వ తేదీన శనివారం రాజమండ్రిలో పార్టీ ముఖ్య నేతలతో పవన్ సమావేశం అవుతారు.

రాత్రి బస మంగళగిరిలోనే

పవన్ కల్యాణ్ పర్యటనలకు హెలికాప్టర్‌లో వెళ్లనున్నారు. రాత్రి తిరిగి మంగళగిరి పార్టీ కార్యాలయానికి చేరుకునేలా షెడ్యూల్ రెడీ అయ్యింది. ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో టికెట్ల విషయంపై పార్టీ ముఖ్యనేతలతో, టీడీపీ అధినేత చంద్రబాబుతో చర్చలు ఉండనున్నాయి. దీనికి వీలుగా జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పటికీ రాత్రి వేళల్లో అందుబాటులో ఉండేలా పార్టీ నేతలు పవన్ పర్యటనలను ప్లాన్ చేస్తున్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన శామీర్‌పేట తహసీల్దార్

మేడ్చల్ మల్కాజ్‌గిరి ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లంచం తీసుకుంటూ శామీర్‌పేట తహసీల్దార్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. తహసీల్దార్ కార్యాలయంలోనే ఓ వ్యక్తి నుంచి రూ. 10 లక్షలు లంచం తీసుకుంటుండగా తహసీల్దార్ సత్యనారాయణను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం కార్యాలయంతో పాటు సత్యనారాయణ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. పాస్‌బుక్‌ల కోసం రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశాడు తహసీల్దార్.

దీంతో బాధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

ఆహ్వానం
తె.ర.వే. జిల్లా ప్రధానకార్యదర్శి అల్లి మోహన్‌రాజ్ గారి కవిత్వం
"అమ్ముల పాది" పుస్తక ఆవిష్కరణ సభ
సభాధ్యక్షులు : సిరిసిల్లా గఫూర్ శిక్షక్ తె.ర.వే. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు
ముఖ్య అతిథి & ఆవిష్కర్త : కొండి మల్లారెడ్డి తె.ర.వే. రాష్ట్ర అధ్యక్షులు
ప్రత్యేక ఆహ్వానితులు : డా॥ సర్లా రామకృష్ణారెడ్డి సెన్సార్‌బోర్డు సభ్యులు, సినర్జి విద్యాసంస్థల అధినేత, హైదరాబాద్
విశిష్ట అతిథి : సూరారం శంకర్ ప్రముఖ గజల్ కవి, తె.ర.వే. రాష్ట్ర ఉపాధ్యక్షులు
డా॥ యస్.కె. రషీద్ ప్రిన్సిపాల్, కర్షక్ బి.ఇడి. కళాశాల, కామారెడ్డి.
పుస్తక సమీక్షకులు : పర్కపెల్లి యాదగిరి తె.ర.వే. రాష్ట్ర ఉపాధ్యక్షులు
వేదిక : కర్షక్ బి.ఇడి. కళాశాల, కామారెడ్డి.
తేది : 18 ఫిబ్రవరి, ఆదివారం 2024 సమయం : ఉ॥ 10-30 ని॥ లకు
తెలంగాణ రచ

ఈనెల 15న కర్నూలు జిల్లాలో సీఎం జగన్ పర్యటన..

అమరావతి, ఫిబ్రవరి 13:రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 15వ తేదీన కర్నూలు జిల్లాకు రానున్నారు. నగరంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడి వివాహ వేడుకల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు జిల్లా అధికారులు సీఎం పర్యటన ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఏర్పాట్లను ఇప్పటికే పరిశీలించారు. సీఎం పర్యటన బందోబస్తు ఏర్పాట్లు వక్కాగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

700మందితో బందోబస్తు.. కర్నూల్ రేంజ్ డీఐజీ

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కర్నూల్ రేంజ్ డీఐజీ సిహెచ్ విజయ రావు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలుకు వస్తున్న సందర్భంగా భద్రత ఏర్పాట్లపై కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జిల్లా పోలీసు యంత్రాంగంతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. గురువారం సీఎం జగన్ పర్యటన సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్.విజయరావు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహానికి సీఎం హాజరవుతున్నందున కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలను, ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

బందోబస్తు విధుల్లో..

అడిషనల్ ఎస్పీ ఒకరు, నలుగురు డీఎస్పీలు, 16మంది సీఐలు, 17మంది ఎస్సైలు, 63మంది ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, 130మంది కానిస్టేబుళ్ళు, 18మంది మహిళా పోలీసులు, 70మంది హోంగార్డులు, ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ ఒకరు, 5మంది డీఎస్పీలు, 9మంది సిఐలు, 30 మంది ఎస్సైలు, 50 మంది ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, 110 మంది కానిస్టేబుళ్ళు, 18మంది మహిళా పోలీసులు, 50మంది హోంగారులు, 3 స్పెషల్ పార్టీలు, 97మంది ఏఆర్ పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొంటారు. హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సీఎం వచ్చే రూట్ బందోబస్తులను పరిశీలించిన అధికారులు..

పోలీసు అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్, ట్రైనీ డీఎస్పీ భావన, సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి, శంకరయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండడం మంచిది..సబ్ ఇన్ స్పెక్టర్ హైమావతి..

అమరావతి, ఫిబ్రవరి 13:ఇంటర్మీడియట్ దశ జీవితంలో చాలా కీలకమైందని ఈ దశలో ఏ విద్యార్థి అయితే కళాశాలలో క్రమశిక్షణ పట్టుదల ఏకగ్రీవంగా పాటుగా సమయస్ఫూర్తితో, సోదర భావంతో మెలిగి చదువుకుంటారో కచ్చితంగా తాను అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుని అందమైన జీవితాన్ని గడుపుతారని సోంపేట సబ్ ఇన్ స్పెక్టర్ బి. హైమావతి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం సోంపేట పట్టణంలో మంగళవీధిలో గల శివగాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులతో ఆమె ప్రత్యేక సమావేశమై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని దిశ చట్టం తో పాటుగా కొన్ని చట్టాల కోసం వివరించారు. ఈ చట్టాలే జీవితంలో చట్టాలుగా ఉపయోగపడతాయని,అందమైన జీవితాన్ని కోరుకునేవారు చెడు ప్రవర్తన కలిగిన వారితో దూరంగా ఉండి కళాశాల ఆవరణములో సహ విద్యార్థులతో సోదర భావం కలిగి ఉండి కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణ,పట్టుదల, ఏకాగ్రతతో విద్యను నేర్చుకోవాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే సంబంధిత విద్యార్థికి చట్టపరంగా కలిగే నష్టాలను వివరించారు. మార్చి మొదటి వారంలో జరగబోయే పబ్లిక్ పరీక్షలను బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి కళాశాల డైరెక్టర్ బాబు, మాస్టర్ ప్రిన్సిపల్ నరేష్ కుమార్ తో పాటుగా అధ్యాపక సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి సమ్మేళనం కింద ప్రభుత్వ శాఖలు.. సంస్థల్లో కొత్తగా చేరేవారికి లక్షకుపైగా నియామక లేఖలు అందజేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా వివిధ విభాగాలు.. సంస్థలలో కొత్తగా చేరేవారికి లక్షకుపైగా నియామక లేఖలు అందజేశారు. అలాగే న్యూఢిల్లీలోని "కర్మయోగి భవన్" సమీకృత ప్రాంగణం తొలిదశ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిషన్ కర్మయోగి సంబంధిత వివిధ మూలస్తంభాల మధ్య సహకారం, సమన్వయానికి ఈ ప్రాంగణం తోడ్పడుతుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- నియామక లేఖలు అందుకున్న యువతరానికి, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో యువతరానికి ఉద్యోగావకాశాల కల్పన కార్యక్రమం పూర్తిస్థాయిలో కొనసాగుతున్నదని ఆయన ఉద్ఘాటించారు.

ఉద్యోగ ప్రకటనలు, నియామక లేఖల జారీ నడుమ వ్యవధి అధికంగా ఉండటంతో లోగడ అక్రమార్జనకు అదొక మార్గంగా మారిందని ప్రధాని గుర్తుచేశారు. అయితే, నేడు ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి పారదర్శకం చేసిందన్నారు. అంతేకాకుండా నిర్దిష్ట వ్యవధిలో నియామక ప్రక్రియను కూడా పూర్తి చేస్తున్నదని పేర్కొన్నారు. తద్వారా ప్రతి యువకుడూ సామర్థ్యం ప్రదర్శించేందుకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. "ఈ రోజున ప్రతి యువకుడు శ్రమించి, నైపుణ్యంతో తమ ఉద్యోగాన్ని సుస్థిరం చేసుకోగలమని విశ్వసిస్తున్నాడు" అని పేర్కొంటూ, దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రధాని మోదీ తెలిపారు. గత ప్రభుత్వాల హయాంతో పోలిస్తే ప్రస్తుత ప్రభత్వం గత పదేళ్లలో 1.5 రెట్లు అధికంగా ఉద్యోగాలిచ్చిందని చెప్పారు. న్యూఢిల్లీలో "కర్మయోగి భవన్" సమీకృత ప్రాంగణం తొలిదశ నిర్మాణానికి శంకుస్థాపన అంశాన్ని కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. సామర్థ్యం వికాసం దిశగా ప్రభుత్వ చొరవను ఇది మరింత బలోపేతం చేస్తుందన్నారు.

ప్రభుత్వ కృషి ఫలితంగా కొత్త రంగాలు రూపుదిద్దుకోవడం, యువతకు ఉపాధి-స్వయం ఉపాధి అవకాశాలు పెరగడం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. అలాగే కుటుంబాల విద్యుత్ బిల్లు భారాన్ని తగ్గించే దిశగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్ల పైకప్పుమీద సౌరశక్తి ఉత్పాదక వ్యవస్థ ఏర్పాటుపై బడ్జెట్ ప్రకటనను గుర్తుచేశారు. దీనివల్ల వారికి ఉచిత విద్యుత్తు లభించడమే కాకుండా గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా ద్వారా ఆదాయం కూడా లభిస్తుందని చెప్పారు. మరోవైపు ఈ పథకం అమలు వల్ల లక్షలాది కొత్త ఉద్యోగాల సృష్టి జరుగుతుందన్నారు. ఇక దాదాపు 1.25 లక్షల అంకుర సంస్థలతో ప్రపంచంలోనే భారతదేశం మూడో అతిపెద్ద అంకుర పర్యావరణ వ్యవస్థగా రూపొందిందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంస్థలలో అనేకం రెండు, మూడు అంచెల నగరాల్లో ఏర్పాటైనవి కావడంపై ప్రధాని మోదీ హర్షం వెలిబుచ్చారు. ఈ సంస్థలన్నీ కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్న నేపథ్యంలో తాజా బడ్జెట్‌లో వాటికి పన్ను రాయితీ కొనసాగింపును ప్రకటించినట్లు గుర్తుచేశారు. అలాగే పరిశోధన-ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం ఈ బడ్జెట్‌లో రూ.లక్ష కోట్ల నిధిని ప్రకటించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

నేటి ఉపాధి సమ్మేళనంలో భాగంగా రైల్వేలోనూ నియామక ప్రక్రియ చేపట్టినట్లు ప్రధానమంత్రి తెలిపారు. సామాన్య ప్రజలు తమ ప్రయాణం కోసం ముందుగా ఎంచుకునేది రైళ్లనేనని పేర్కొన్నారు. దేశంలో రైల్వేల రంగం భారీస్థాయిలో రూపాంతరం చెందుతున్నదని, రాబోయే దశాబ్దంలో ఇది సంపూర్ణం కానుందని శ్రీ మోదీ వివరించారు. కాగా, 2014కు ముందు ప్రభుత్వాలు రైల్వే రంగంపై పెద్దగా శ్రద్ధ చూపిన దాఖలాలు లేవన్నారు. ఆ మేరకు రైలు మార్గాల విద్యుదీకరణ, డబ్లింగ్‌తోపాటు కొత్త రైళ్లను ప్రారంభించడం, ప్రయాణిక సౌకర్యాలు మెరుగుపరచడం వంటివి చేపట్టలేదని ఆయన ఉదాహరించారు. అయితే 2014 తర్వాత, రైల్వేల ఆధునికీకరణతోపాటు, ఉన్నతీకరణపై దృష్టి సారించి రైలు ప్రయాణానుభవాన్ని పునరావిష్కరించే కార్యక్రమాలు చేపట్టామని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రమాణాలతో 40,000 ఆధునిక బోగీలను తయారుచేసి, సాధారణ రైళ్లకు అమర్చనున్నామని చెప్పారు. తద్వారా ప్రయాణికులకు సౌకర్యాలు, నడపాయాలు పెరుగుతాయని ఆయన తెలిపారు.

అనుసంధానంతో ఒనగూడే విస్తృత ప్రభావాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- కొత్త మార్కెట్లు, పర్యాటక రంగ విస్తరణ, కొత్త వ్యాపారాలు సహా మెరుగైన అనుసంధానంతో లక్షలాది ఉద్యోగ అవకాశాలు కూడా అందివస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అందుకే 'అభివృద్ధిని వేగిరపరచే మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెంచబడుతున్నాయి" అన్నారు. తదనుగుణంగా ఇటీవలి బడ్జెట్‌లో మౌలిక సదుపాయాలపై పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రధానమంత్రి చెప్పారు.

ఈ నిధులతో కొత్త రైలుమార్గాలు, రహదారులు, విమానాశ్రయాలు, జలమార్గాల ప్రాజెక్టులు రూపుదిద్దుకోవడమేగాక కొత్త ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు.

ఈసారి ఉపాధి సమ్మేళనంలో పారామిలటరీ దళాల్లో నియామకాలు అత్యధిక సంఖ్యలో ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఈ బలగాల ఎంపిక ప్రక్రియలో సంస్కరణల గురించి వివరిస్తూ- ఈ ఏడాది జనవరి నుంచి హిందీ, ఆంగ్లం సహా 13 భారతీయ భాషలలో పరీక్ష నిర్వహించబడుతున్నదని తెలిపారు. దీనివల్ల లక్షలాది అభ్యర్థులకు సమానావకాశం లభిస్తుందని చెప్పారు. సరిహద్దు భద్రత, తీవ్రవాద ప్రభావిత జిల్లాలకు ఈ బలగాల కోటాను పెంచినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. వికసిత భారత్ ప్రయాణంలో ప్రభుత్వ సిబ్బంది పాత్రను ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. "ఇవాళ ఇక్కడ హాజరైన లక్ష మందికిపైగా కర్మయోగులు (ఉద్యోగులు) ఈ ప్రయాణానికి కొత్త శక్తిని, వేగాన్ని జోడిస్తారు" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. అనునిత్యం దేశాభివృద్ధే కర్తవ్యంగా విధులు నిర్వర్తించాల్సిందిగా వారికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా 800కుపైగా కోర్సులు, 30 లక్షల మంది వరకూ వాడకందారులుగల 'కర్మయోగి భారత్ పోర్టల్' గురించి తెలుపుతూ, దీనిద్వారా పూర్తి ప్రయోజనం పొందాల్సిందిగా సూచించారు.

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఉపాధి సమ్మేళనం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతోపాటు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోనూ నియామకాలు చేపట్టారు. ఈ ప్రక్రియలో ఎంపికైన వారంతా వివిధ మంత్రిత్వ శాఖలు/ప్రభుత్వ విభాగాలలో ఉద్యోగులుగా చేరుతారు. ఈ మేరకు రెవెన్యూ, హోమ్, ఉన్నత విద్య, అణు ఇంధన, రక్షణ, ఆర్థిక సేవల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ, గిరిజన వ్యవహారాలు, రైల్వే తదితర పలు మంత్రిత్వ శాఖల పరిధిలో వివిధ హోదాలలో వీరు బాధ్యతలు నిర్వర్తిస్తారు.

దేశంలో ఉపాధి కల్పనకు అగ్ర ప్రాధాన్యంపై ప్రధానమంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశగా ఉపాధి సమ్మేళనాల నిర్వహణ ఒక ముందడుగు. ఈ కార్యక్రమం ఉపాధి కల్పనను మరింతగా ప్రభావితం చేస్తుంది. యువతకు సాధికారత సహా దేశాభివృద్ధిలో ప్రత్యక్ష భాగస్వామ్యం దిశగా ప్రయోజనాత్మక అవకాశాలను కల్పిస్తుంది. కొత్త ఉద్యోగులు 'కర్మయోగి ప్రారంభ్' కోర్సు ద్వారా శిక్షణ పొందే వీలుంటుంది. ఇది 'ఐగాట్ కర్మయోగి' పోర్టల్‌లోని ఆన్‌లైన్ మాడ్యూల్ కాగా, ఇందులో 880కిపైగా ఇ-లెర్నింగ్ కోర్సులను 'ఎక్కడైనా, ఏ పరికరంతోనైనా' అభ్యసించే వీలుంటుంది.

25వేల పోస్టులని చెప్పి ఆరు వేలకే నోటిఫికేషనా.. జగన్‌ను దులిపేసిన షర్మిల

అమరావతి, ఫిబ్రవరి 13:ఏఎలో వైసీపీ ప్రభుత్వంపై నిత్యం దుమ్మెత్తి పోస్తున్న పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఆ పార్టీ సోషల్ మీడియా టార్గెట్ గా ఎక్స్ లో పోస్టు పెట్టారు. వైసీపీ సర్కార్ పై తాను చేస్తున్న విమర్శలకు కౌంటర్లు ఇస్తున్న సోషల్ మీడియా విభాగం చేతనైతే తన ప్రశ్నలకు జవాబు ఇవ్వాలంటూ ఆమె సవాల్ చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో తాజాగా ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీని టార్గెట్ చేస్తూ షర్మిల అన్న వైఎస్ జగన్ ను టార్గెట్ చేశారు. మధ్యలో తండ్రి వైఎస్సార్ ను కూడా లాగారు.గతంలో 52 వేల పోస్టులతో మహానేత వైఎస్సార్ డీఎస్సీ వేస్తే.. ఇప్పుడు ఆయన వారసుడిగా చెప్పుకునే జగన్ అన్న 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ వేశాడని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేసే వైసీపీ నాయకులు, వీళ్ళను మోసే సోషల్ మీడియాకు ఓ సవాల్ అంటూ షర్మిల పలు ప్రశ్నలు సంధించారు. ఇందులో గతంలో వైఎస్ హయాంలో నిర్వహించిన డీఎస్సీకి, ఇప్పుడు జగన్ సర్కార్ నిర్వహిస్తున్న డీఎస్సీకి మధ్య తేడా గుర్తుచేశారు. 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడని అన్న జగన్ ను షర్మిల ప్రశ్నించారు. 5 ఏళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారు. 3. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటి .. 4. టెట్,డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలి - 5. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా .. టెట్ కి 20 రోజులు,తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధి నా-6.జూఖీ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్ కి గుర్తులేదా .. 7. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా.. 8.రోజుకి 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా .. 9. మానసిక ఒత్తిడికి గురి చేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా-ఇది కక్ష్య సాధింపు చర్య కాదా. ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలి.

దేశంలో ఎక్కడైనా ఉందా అని అడిగారు.టెట్ కి 20 రోజులు,తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధేనా ఇచ్చేది అని షర్మిల అడిగారు. వైఎస్ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్ కి గుర్తులేదా అని అడిగారు. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా అని ప్రశ్నించారు. రోజుకి 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా అని అడిగారు.

మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా .. ఇది కక్ష్య సాధింపు చర్య కాదా.. అని షర్మిల నిలదీశారు. నవ రత్నాలు,జాతి రత్నాలు అని చెప్పుకొనే జగన్ అన్న.. ఆయన చుట్టూ ఉండే సకలం శాఖ మంత్రులు ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలన్నారు.1. 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడ .. 2. 5 ఏళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారు. 3. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటి .. 4. టెట్,డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం

జగన్ అంటే ఓ ప్రిజనరీ.. చంద్రబాబు అంటే విజనరీ.. నారా లోకేష్ ..

అమరావతి, ఫిబ్రవరి 13:జగన్ అంటే ఓ ప్రిజనరీ.. చంద్రబాబు అంటే విజనరీ అంటూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. జగన్ ను చూస్తే ఓ ఖైదీ గుర్తుకొస్తారని, చంద్రబాబును చూస్తే విజన్ ఉన్న నాయకుడు కనిపిస్తారని అన్నారు. ఇటీవల జగన్ మీబిడ్డ మీబిడ్డ అని అంటున్నారని చెబుతూ ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

మీ బిడ్డ అని ఎందుకు అంటున్నానంటే.. పొరపాటున మళ్లీ గెలిచి అధికారంలోకి వస్తే నేను మీ బిడ్డను కదా మీ భూమి నాకు ఇచ్చేయండంటూ జగన్ గుంజుకుంటారని లోకేశ్ చెప్పారు.

మంచి చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జనం

ఉత్తరాంధ్రలోని పాతపట్నంలో మంగళవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ, బాంబులకే భయపడని కుటుంబం మాది, మీ ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడతామా అంటూ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భయం తమ బయోడేటాలోనే లేదని చెప్పారు. చంద్రబాబును అరెస్టు చేసి జైలులో పెడితే టీడీపీ శ్రేణులు అధైర్యపడతారని జగన్ భావించారని అన్నారు. ఏ తప్పూ చేయని చంద్రబాబును 53 రోజులు జైలుకు పంపించారన్నారు. .. లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన జగన్ జైలుకు వెళ్లే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా ప్రజల రక్తంలోనే పౌరుషం ఉందన్నారు. మంచి చేసిన వారిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని, అన్యాయం చేసిన వారిని ఇక్కడే పాతిపెడతారని.. ఆ శక్తి కేవలం శ్రీకాకుళం జిల్లా ప్రజలకు మాత్రమే ఉందని మెచ్చుకున్నారు.

జాబ్ క్యాలెండర్

ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్.. ఐదేళ్లూ ఆ విషయమే పట్టించుకోకుండా తీరా ఎన్నికల ముందు జాబ్ నోటిఫికేషన్లు ఇస్తున్నాడని చెప్పారు. ఇది నిరుద్యోగులను మభ్యపెట్టడమేనని చెబుతూ మోసపోవద్దంటూ నిరుద్యోగులను లోకేశ్ హెచ్చరించారు. లక్షల్లో ఖర్చు చేసి కోచింగ్ లు తీసుకుని జాబ్ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని నిరుద్యోగ యువత కష్టాలు తనకు తెలుసని అన్నారు. ఒక్క రెండు నెలలు ఓపిక పడితే టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

ఇంతకీ అవినీతి మొత్తం ఎంత జగన్

చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినపుడు 200 కోట్ల అవినీతి జరిగిందని ప్రభుత్వం ఆరోపించిందని లోకేశ్ గుర్తుచేశారు. ఆ తర్వాత అది 275 కోట్లకు, నిన్న కాక మొన్న కేవలం 27 కోట్ల అవినీతి అంటూ అధికారులు చెబుతున్నారని ఆరోపించారు. 'మీ ప్రభుత్వ అవినీతి, మా చిత్తశుద్ధి' పై చర్చకు ఎప్పుడైనా సరే సిద్ధమని నారా లోకేశ్ చెప్పారు. టైము డేటు ఫిక్స్ చేసి చెప్పాలంటూ జగన్ కు సవాల్ విసిరారు.

బోర్డులపైనే మీ నమ్మకం ..

'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ పలుచోట్ల బోర్డులు కనిపిస్తున్నాయని నారా లోకేశ్ చెప్పారు. ఆ బోర్డుల్లో ఎవరెవరో కనిపిస్తున్నారని అంటూ.. 'మీ అమ్మ, మీ చెల్లెలే మిమ్మల్ని నమ్మలేదు.. మమ్మల్నెలా నమ్మమంటావు' అంటూ జగన్ ను ప్రశ్నించారు. ఎన్నికల ముందు అమ్మను, చెల్లెను వాడుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లిద్దరినీ మెడబట్టి బయటకు పంపించాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ సొంత చెల్లెలు షర్మిలతో పాటు వైఎస్ సునీత తమకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసే పరిస్థితి వచ్చిందని గుర్తుచేశారు. ఇంట్లో ఉన్న మహిళలకే రక్షణ కల్పించలేని ఈ ముఖ్యమంత్రి మనకు రక్షణ కల్పిస్తాడా.. అనేది ఇక్కడున్న మహిళలు ఆలోచించాలని లోకేశ్ చెప్పారు. జగన్ పాలనపై సొంత కుటుంబ సభ్యులు విమర్శలు చేసినా వైసీపీ పేటీఎం కుక్కలు మొరుగుతున్నాయని, నీచంగా విమర్శలు చేస్తున్నారని లోకేశ్ వివరించారు.

షర్మిల టైమ్ పాస్ నాయకురాలు - మంత్రి రోజా

అమరావతి, ఫిబ్రవరి 13: ఏపీలో టైమ్ పాస్ రాజకీయాలు చేయడానికి వచ్చిందంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని? అందుకే జనసేనాని పవన్ కల్యాణ్ ను వీరు రంగంలోకి దించారని చెప్పారు. నగరిలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు పవన్ కల్యాణ్ మాటలు కూడా వివి విని బోర్ కొట్టడంతో షర్మిలను రంగంలోకి దించారని ఎద్దేవా చేశారు. షర్మిల మాట్లాడుతున్న ప్రతి మాట కూడా చంద్రబాబు స్క్రిప్టేనని అన్నారు.చంద్రబాబుకు షర్మిల తన కొడుకు పెళ్లి కార్డు ఇచ్చారని, .. వైఎస్సార్ ను వంచలూడదీసి కొడతానన్న పవన్ ఇంటికి కూడా వెళ్లి వెడ్డింగ్ కార్డు అందజేశారని రోజా విమర్శించారు. చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డితో షర్మిల పొత్తు పెట్టుకుందని ఆరోపించారు.

రాజ్యసభలో టిడిపి ఖాళీ .. ఆ పార్టీ పతనానికి ఇదే నిదర్శనం .. మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 13:చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో షర్మిల చేతులు కలపడం దురదృష్టకరమని అన్నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి వల్లే ఎక్కువ సాగునీటి జలాలు ఏపీకి వచ్చాయని తెలిపారు. 2018కి ముందు ఏపీలో 60 లక్షల దొంగ ఓట్లను టీడీపీ చేర్చిందని విమర్శించారు.

టీడీపీ దొంగ ఓట్లు నమోదు చేయడం వల్ల తాము కొన్ని స్థానాల్లో ఓడిపోయామని అన్నారు. రాప్తాడులో సిద్ధం సభ ఏర్పాట్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అంటేనే నిజం అని.. ఖచ్చితంగా నిజం గెలుస్తుందన్నారు. టీడీపీ పతనావస్థకు చేరిందని, ఇది ప్రారంభం మాత్రమేనని అన్నారు.

ఏపీ రైతులకు జరిగిన మేలు తెలంగాణ అసెంబ్లీలో మంత్రులే చెబుతున్నారని అన్నారు. ఏపీలో అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో తెలంగాణ అసెంబ్లీలో చర్చ వింటే తెలుస్తుందన్నారు. రాజ్యసభలో టీడీపీ ఖాళీ అవుతోందని, పతనావస్థకు ఇదే నిదర్శనమని అన్నారు. టీడీపీ ఏం చేసిందో చెప

పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారు

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని చెప్పారు. అయినా కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలన్నారు. కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడగాలని సూచించారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్తుచేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయని చెప్పారు. నాడు కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. తాము నీళ్లు లేని ప్రాంతం నుంచి ప్రాజెక్టును తరలించి పంటలకు నీళ్లు అందించామన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే ఆ జలాల వల్లే జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారని, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధాకరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించొద్దని తాము నిద్ర లేపితే లేచారని, ఈ రోజు బీఆర్ఎస్ సభ ఉందని మీరు డైవర్ట్ చేయడం కోసం పోటీ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు

ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయాన్ని కేంద్రానికి అప్పగించడంపై అనవసర రాద్ధాంతం

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);చేస్తున్నారని రాద్ధాంతం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎన్ ఎన్ ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ పార్టీలు ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయాల్లో రకరకాల ప్రకటనలు, ఆరోపణలు చేస్తున్నారని,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విభజన చట్టం అమలు చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా కోరారన్నారు. కృష్ణా, గోదావరి నదులకు బోర్డులను ఏర్పాటు చేయాలని విభజన చట్టం చెప్పిందని,అప్పుడు జరిగిన అపెక్స్ మీటింగ్ లలో అప్పటి ముఖ్యమంత్రులు కేసీఆర్ గారు, చంద్రబాబు గారు.. తర్వాత కాలంలో కేసీఆర్ గారు, జగన్ గారు అందరూ కూడా కేఆర్ఎంబీ, గోదావరి రివర్ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారన్నారు. రెండవ అపెక్స్ సమావేశంలో అప్పటి పార్లమెంటు సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర జల వనరుల శాఖా మంత్రి సమాధానం చెప్పారన్నారు. 290 టీఎంసీలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారే సంతకం పెట్టారు. బచావత్ ట్రిబ్యునల్ ఉన్నప్పటికీ నీటి కేటాయింపులు జరపాలనే ఉద్దేశ్యంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కమిటీని ఏర్పాటు చేసినా కూడా కేసీఆర్ నిర్లక్ష్యం చేసారన్నారు. ఇప్పుడు కొత్తగా కేంద్రానికి అప్పగించడం అనే దాని మీద రాద్ధాంతం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని, జగన్ ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు ఒకే కాంట్రాక్టర్ నడుపుతున్నాడని, కాబట్టే రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతిన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కేంద్రాన్ని తప్పుబట్టాలనే చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాల యొక్క హక్కులను హరించాలని బోర్డులను ఏర్పాటు చేయలేదన్నారు. నదులు పారుతున్న రాష్ట్రాలలో సమస్యలు తలెత్తకుండా రైతుల సంక్షేమం కోసం, చిట్టచివరి ఆయకట్టుకు కూడా నీరందాలనే లక్ష్యంతో ట్రిబ్యునల్ బోర్డులను రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసారన్నారు. కృష్ణా, గోదావరి బోర్డులను విభజన చట్టం కోసం ఏర్పాటు చేసారు. రాష్ట్రాల హక్కులను హరించడం కోసం కాదన్నారు. తుంగభద్ర, కావేరీ, నర్మద నదులపై బోర్డులు ఉన్నాయని,నాటి ప్రభుత్వాలు రివర్ బోర్డులను రాజ్యాంగబద్ధంగా ఏర్పాటుచేయడం జరిగింది.. కానీ, పెత్తనం కోసం కాదన్నారు. నదుల నిర్వహణలో తలెత్తే వైరుధ్యాల పరిష్కారానికి బోర్డులను ఏర్పరచడం జరిగిందన్నారు. గతంలో కృష్ణా బోర్డుమీద విరుద్ధంగా వ్యవహరించిన సందర్భాలు లేవు కాని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం.. కృష్ణా నదీజలాల పునఃపంపిణీ విషయంలో బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరిందని, ఇప్పుడు మాటమార్చి కేంద్రాన్ని నిందించేలా దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. నదీజాలాల పంపిణీ విషయంలో ఎలాంటి వివాదాలు, సమస్యలు తలెత్తుకుండా, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చిట్టచివరి పంట వరకు నీటిని అందించేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు రాజకీయంగా చేస్తున్న ఆరోపణలు తెలంగాణ ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా ఉన్నాయి. కేవలం వాటాల కోసం మాత్రమే ఈరకమైన ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల చీకటి ఒప్పందం ఇదే నన్నారు. అపెక్స్-1,2 సమావేశాల్లో మాట్లాడిన మాటలకు భిన్నంగా నిన్న శాసనసభలో మాట్లాడారు. ఇటీవలి కాలంలో పురపాలక శాఖలో, ఐటీ శాఖలో అనేక అక్రమాలు, అవినీతికి పాల్పడ్డట్టు విచారణలో అనేక విషయాలు బయటికి వస్తున్నాయన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ చుట్టూ తిరిగిన ఉన్నతాధికారులే భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారు. దీంట్లో కేటీఆర్ గారి పాత్ర ఎంత ఉందో దర్యాప్తు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. జీఎచ్ఎంసీ పరిధిలో కేటీఆర్ గారి దగ్గరి వ్యక్తులుగా ఉన్న మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కథనాలు ఎందుకు వస్తున్నాయి..?అప్పటి అవినీతిని కాపాడుకునేందుకే కేటీఆర్ వారిని కాంగ్రెస్ పార్టీలోకి పంపిస్తున్నారా..??బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ పార్టీతో సన్నిహిత సంబంధాలను బలపరుచుకునేందుకేనా ఈ నాటకాలు..అని ప్రభాకర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమే కృష్ణా బేసిన్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారం. దేశంలో నరేంద్ర మోదీ గారికి అనుకూలంగా వీస్తున్న పవనాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొట్టుకుపోతాయనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

యుఎఇ ని మరియు కతర్‌ను సందర్శించే కంటే ముందు ప్రధాన మంత్రి జారీ చేసిన ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:నేను ఒక అధికారిక సందర్శన పై ఫిబ్రవరి 13 వ, 14 వ తేదీ లలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కు మరియు ఫిబ్రవరి 14 వ, 15 వ తేదీ లలో కతర్ ప్రయాణమై వెళ్తుతున్నాను. 2014వ సంవత్సరం తరువాత నేను జరుపుతున్న ఏడో యుఎఇ యాత్ర, మరి అలాగే కతర్ కు రెండో యాత్ర అని చెప్పాలి.

గడచిన తొమ్మిది సంవత్సరాల లో, యుఎఇ తో మన సహకారం వివిధ రంగాల లో ఉదాహరణ కు వ్యాపారం మరియు పెట్టుబడి, రక్షణ ఇంకా భద్రత, ఆహారం మరియు ఇంధన భద్రత, విద్య ల వంటి రంగాలలో అనేక రెట్లు వృద్ధి చెందింది. మన సాంస్కృతిక మరియు రెండు దేశాల ప్రజల మధ్య పారస్పరిక సంబంధాలు ఇది వరకు ఎన్నడు లేనంత గా బలం గా మారాయి.

అబు ధాబీ లో యుఎఇ అధ్యక్షుడు శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నాహ్యాన్ తో సమావేశమై మన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకుపోయే అంశం లో విస్తృత శ్రేణి చర్చలు జరపాలని నేను ఆశపడుతున్నాను. ఇటీవల గుజరాత్ లో జరిగిన వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమిట్ 2024 కు ముఖ్య అతిథి గా శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నాహ్యాన్ విచ్చేసినప్పుడు ఆయన కు ఆతిథేయి గా వ్యవహరించే సౌభాగ్యం నాకు దక్కింది.

దుబయి పాలకుడు మరియు యుఎఇ ఉపాధ్యక్షుడు, ప్రధాని, ఇంకా రక్షణ మంత్రి అయినటువంటి శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ రాశిద్ అల్ మక్తూమ్ ఆహ్వానించిన మీదట, నేను 2024 ఫిబ్రవరి 14 వ తేదీ నాడు దుబయి లో వరల్డ్ గవర్నమెంట్ సమిట్ లో ప్రపంచ నేతల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నాను. ప్రధాని శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ రాశిద్ తో నేను జరబోయే చర్చలు దుబయి తో మన బహుముఖీన సంబంధాల ను బలపరచుకోవడం అనే అంశం పై కేంద్రీకృతం కానున్నాయి.

ఇదే యాత్ర లో, నేను అబు ధాబీ లో ఒకటో హిందూ మందిరాన్ని కూడా ప్రారంభించనున్నాను. ఈ బిఎపిఎస్ దేవాలయం సద్భావన, శాంతి మరియు సహనం ల తాలూకు విలువల కు ఒక చిరకాలిక ప్రశంస కానుంది; ఈ విలువల ను భారతదేశం మరియు యుఎఇ లు పాటిస్తూ వస్తున్నాయి.

అబు ధాబీ లో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమం లో నేను యుఎఇ లోని అన్ని ఎమిరేట్ ల నుండి తరలివచ్చే భారతీయ సముదాయం యొక్క సభ్యుల ను ఉద్దేశించి ప్రసంగిస్తాను.

కతర్ లో నేను అమీరు శ్రీ శేఖ్ తమీమ్ బిన్ హమాద్ అల్ థానీ తో భేటీ అవ్వాలని ఆశపడుతున్నాను. ఆయన నాయకత్వం లో కతర్ మహత్తరమైన వృద్ధి ని మరియు పరివర్తన ను నమోదు చేస్తూ వస్తోంది. కతర్ లో ఇతర ఉన్నతాధికారుల తో కూడాను సమావేశమవ్వాలని నేను ఆశపడుతున్నాను.

భారతదేశం మరియు కతర్ ల మధ్య చరిత్రాత్మకమైనటువంటి సన్నిహిత మరియు మైత్రీపూర్వక సంబంధాలు నెలకొన్నాయి. ఇటీవల కొన్నేళ్ళ లో, మన మధ్య ఉన్నత స్థాయి రాజకీయ ఆదాన ప్రదానాలు, రెండు దేశాల మధ్య వ్యాపారం మరియు పెట్టుబడి వృద్ధి చెందడం, మన ఇంధన భాగస్వామ్యం బలపడడం మరియు సంస్కృతి లో, విద్య రంగం లో సహకారం సహా అన్ని రంగాల లో బహుముఖీన సంబంధాలు నిరంతరం గాఢం గా మారుతూ ఉన్నాయి. దోహా లో 8,00,000 మంది కి పైగా భారతీయ సముదాయం ఉండడం ప్రగాఢ సంబంధాల కు ప్రమాణం గా ఉంది.

పారిశ్రామిక గ్రామీణ సడక్ బంద్‌ను జయప్రదం చేయండి

- నగరంలో విస్తృత ప్రచారం
- కార్మిక, రైతు వ్యతిరేకి మోడీ

ఖమ్మం, ఫిబ్రవరి 13:(నేటినిజం ప్రతినిధి): మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ సడక్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో విస్తృత ప్రచారం చేశారు. మయూరి సెంటర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ప్రతి దుకాణానికి వెళ్లి బంద్ ఆవశ్యకతను వామపక్ష నేతలు వివరించారు. సామాన్యులకు సైతం బంద్ ప్రచార కరపత్రాలను అందించి బంద్ కు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం గాంధీ చౌక్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ... మోడీ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారన్నారు. కార్మిక, రైతు వ్యతిరేకికగా అంబానీ, అదానీలు సహా కార్పొరేట్ శక్తులకు సానుకూలంగా పాలన సాగిస్తున్నారన్నారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ఆయన తెలిపారు. అనేక దశాబ్దల కరబడి సాధించుకున్న హక్కులను మోడీ హననం చేశారని రాను రాను సమ్మె హక్కును కూడా తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాదని హేమంతరావు ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి దాని స్థానంలో యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలను రూపొందించారన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మూడు నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చారని దీనితో వ్యవసాయ రంగ సునుగడే ప్రశ్నార్థకమవుతుండన్నారు. రైతాంగ పోరాట ఫలితంగా తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ మళ్లీ అధికారంలోకి వస్తే వాటిని అమలు చేసి వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రమాదం ఉందని హేమంతరావు తెలిపారు. మోడీ విధానాలను నిరసిస్తూ జరిగే బంద్ లో యావత్ ప్రజానీకం పాల్గొని మోడీకి కార్మిక, రైతాంగం శక్తిని, పోరాట పటిమను రుచి చూపాలని ఆయన పిలుపునిచ్చారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, యర్రా శ్రీకాంత్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఆవుల అశోక్, జి.రామయ్య, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, మల్లేష్, సిహెచ్ నీతామహాలక్ష్మి, యర్రా శ్రీను, వై.విక్రం, సుదర్శన్, రౌంగల తిరుపతిరావు, వై.సాంబ శివారెడ్డి, మోహన్రావు తదితరులున్నారు.

సఖిజాతీయ మహిళామండలి నేషనల్ కో- కన్వీనర్ గా దండమూడి గిరిజ

ఖమ్మం, ఫిబ్రవరి 13:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో జరిగిన సఖిజాతీయ మహిళా మండలి సమావేశంలో దండమూడి గిరిజను సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ కో-కన్వీనర్ గా సంస్థ ఫౌండర్ & చైర్మన్ నరాల సత్యనారాయణ నియమించారు. 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ దండమూడి గిరిజకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నియమించబడ్డ నేషనల్ కో- కన్వీనర్ దండమూడి గిరిజ బేడ బుడగ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలుగా ఆ తర్వాత జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నారని స్వచ్ఛభారత్, కరోనా టైంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, నిరుపేద మహిళలకు అండగా ఉంటూ సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ వారి మన్నన లను పొందుతున్నారని చిట్టి పొట్టి తగాదాలతో భార్యా భర్తలు విడిపోవడం వచ్చిన సమయంలో కూడా వారికి నచ్చచెప్పి కౌన్సిలింగ్ ఇప్పించి కలిపిన దాఖలు కూడా ఉన్నాయన్నారు, ఎన్నో కుటుంబాలను నిలబెట్టారని పేర్కొన్నారు.

అడిగితే వచ్చేది శూన్యం..పోరాడితేనే రాజ్యాధికారం

-గోడపత్రికను ఆవిష్కరించిన బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రికను హన్వాడ మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడు తూ మహబూబ్ న గర్ పార్లమెంటులో 65 శాతం పైగా బీసీఓటర్లు ఉన్నారని వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే పార్లమెంట్ టికెట్లు కేటాయించాలనిడిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజకీయ అణచివేతకు గురవుతున్న బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కకుండా అగ్రకుల నాయకులు కుట్ర పన్నుతున్నారని ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే వారికి బీసీలు గుర్తుకు వస్తారు తప్ప, వారి బాగోగులు పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తుండడంతో అన్ని పార్టీల నుంచి వలస నాయకులు పార్లమెంటు సీటు కోసం కాచు కూర్చున్నారని, అడ్డగోలుగా మాయ మాటలు చెబితే ఓట్లు వేయడానికి ఈసారి బీసీలు సిద్ధంగా లేరని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు స్థానికులైన బీసీలకే సీట్ కేటాయించాలని, బీసీలకు సీటు కేటాయించిన పార్టీకి బీసీ సేన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీసేన నాయకులు నర్సిములు, రాజు, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 11టన్నుల నిషేధిత గంజాయి దహనం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే రోజు దశల వారీగా నిషేధిత గంజాయిని దహనం చేసిన ఘనతను దక్కించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 27 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే నిషేధిత గంజాయిని దహనం చేయడం జరిగింది: ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,061 కేజీల నిషేధిత గంజాయిని మంగళవారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ 27 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్, సభ్యులైన ఓఎస్డి సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేందర్రావుల ఆధ్వర్యంలో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నిషేధిత గంజాయిని మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ముందుగా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగల బెట్ట డం జరిగింది. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ...కొందరు అక్రమ సార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్న వారిని అరికట్టడం కోసం జిల్లా పోలీస్ శాఖలో రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తో పాటు ఓఎస్డి సాయి మనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు, డీసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఇన్స్పెక్టర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో టెక్నాలజీ ఆధారిత ఏసీసీల తయారీకి ప్రభుత్వం ప్రోత్సాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:పిఎల్ఐ పథకం కింద అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ తయారీ సౌకర్యాల ఏర్పాటు కోసం బిడ్డర్‌లను ఎంపిక చేసేందుకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఐ) న్యూఢిల్లీలోని ఐ ఎఫ్ సి ఐ లిమిటెడ్ లో ప్రీ-బిడ్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్స్ (ఎసిసి) కోసం ఉత్పాదకతతో ముడిపడిన ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) కింద మొత్తం 10 గిగావాట్ల పిఎల్ఐ ఎసిసి సామర్థ్యం కోసం ఎంహెచ్ఐ నిర్వహిస్తున్న అంతర్జాతీయ ప్రక్రియ రెండో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు సమావేశంలో పరిశ్రమ, ప్రభుత్వ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. నిన్న జరిగిన ఈ సమావేశంలో నీతి ఆయోగ్, విద్యుత్ శాఖ,, ఎంఎన్ఆర్ఈ, ఐఈఎస్ఏ లాంటి పరిశ్రమల సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు. ఎసిసి తయారీలో భారతదేశ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా సమావేశం ఒక ముఖ్యమైన అడుగు గా ఉంటుందని భావిస్తున్నారు.

10 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గిగా-స్కేల్ అడ్వాన్స్ డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) తయారీ సౌకర్యాల ఏర్పాటుకు బిడ్లను కోరుతూ జారీ చేయనున్న అంతర్జాతీయ టెండర్ కు సన్నాహకంగా ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించారు. ప్రతిష్టాత్మక పిఎల్ఐ ఎసిసి పథకం కింద భారత ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగంలో నృజనాత్మకత, స్వావలంబన సాధించడానికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో సాంకేతిక-ఆధారిత ఎసిసిల తయారీని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

10 గిగావాట్ల ఎసిసి సామర్థ్యం కోసం ఆహ్వానించనున్న అంతర్జాతీయ టెండర్ పరిధి లక్ష్యాలపై మంత్రిత్వ శాఖ వివరణాత్మక వివరణ ఇచ్చింది. టెక్నికల్ స్పెసిఫికేషన్లు, అర్హత ప్రమాణాలు, మూల్యాంకన ప్రక్రియ తదితర అంశాలను వివరించారు. బిడ్డర్ల నుంచి సందేహాలు, వివరణల స్వీకరణకు చివరి తేదీ 2024 మార్చి 4 గా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే మాట్లాడుతూ ప్రీ-బిడ్ సమావేశం టెండర్ల ప్రక్రియలో ఒక ముఖ్యమైన ప్రక్రియ అని అన్నారు. సుస్థిర ఇంధన సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశానికి అంతర్జాతీయంగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు పిఎల్ఐ ఎసిసి పథకం కీలకంగా ఉంటుందన్నారు. స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) , అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత భారత్) భారతదేశం అభివృద్ధి చెందాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా దేశ పునరుత్పాదక ఇంధన రంగంలో విప్లవం తీసుకు రావడానికి జరుగుతున్న ప్రయత్నాలలో దేశీయ అంతర్జాతీయ భాగస్వాములు పాల్గొనేలా చూసేందుకు అవసరమైన అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు.

టెండర్ డాక్యుమెంట్లు 2024 జనవరి 24 నుంచి అందుబాటులో ఉన్నాయి. బిడ్ దాఖలు చేయడానికి గడువు తేదీ 2023 ఏప్రిల్ 22 . 2024 ఏప్రిల్ 23న బిడ్లను తెరుస్తారు. సిపీపీ పోర్టల్ ద్వారా క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ (ఖిఅఖా) విధానంలో ఆన్‌లైన్‌లో పారదర్శక రెండు-దశల ప్రక్రియ ద్వారా బిడ్డింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఈ విధానం వల్ల బిడ్డర్ల ఎంపిక నిష్పాక్షికంగా , పారదర్శకంగా, సామర్థ్యం ఆధారంగా జరుగుతుంది. దీనివల్ల భారతదేశ ఎసిసి తయారీ రంగం అభివృద్ధి కోసం అత్యుత్తమ ప్రపంచ సంస్థలు ముందుకు వస్తాయి.

పిఎల్ఐ ఎసిసి పథకం, గ్లోబల్ టెండర్ ప్రక్రియ గురించి మరింత సమాచారం, తాజా వివరాల కోసం, ఆసక్తిగల సంస్థలు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారిక

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వని మోడీని,బీజేపీనీ ఓడించండి

- 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక బంద్ కి డివైయఫ్ఐ సంపూర్ణ మద్దతు

- డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్

ఖమ్మం, ఫిబ్రవరి 13:(నేటినిజం ప్రతినిధి): యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వని మోడీని, బీజేపీనీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని,16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక, గ్రామీణ బంద్ కి డివైయఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందనీ జయప్రదం చేయాలని డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక బోడేపూడి భవన్ లో డివైయఫ్ఐ వైరా పట్టణ, రూరల్ సమావేశం పట్టణ అధ్యక్షుడు చిత్తారు మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు...దేశంలో మోడీ, బీజేపీ పాలనలో నిరుద్యోగ తీవ్రత వివరీతంగా పెరిగిపోయిందని,అధికారంలోకి వచ్చాక ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా యువతను మోసం చేశారని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని మోడీని,బీజేపీ నీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని ఆయన పిలు?నిచ్చారు. అలాగే ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక, గ్రామీణ బంద్ కి డివైయఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందనీ జయప్రదం చేయాలని ఆయన పిలు?నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైయఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ నాగుల్ పాషా, జిల్లా నాయకులు కనపర్తి గిరి, నాగిరెడ్డి, సుజాత, నర్సింహారావు, కార్తిక్, నరేష్, సురేష్ తదితరులున్నారు.

వేయి స్తంభాల గుడి మండపం పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హనుమకొండ,ఫిబ్రవరి 13: హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తయ్యాయి. కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం వేయి స్తంబాల గుడి మండపం పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామప్ప దేవాలయాన్ని రూ. 60 కోట్లతో అభివృద్ధి చేసి పర్యాట కులకు వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నాం. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్‌లు, బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించావన్నారు. అలాగే ములుగులో సమ్మక్క –సారక్క గిరిజన యూనివర్సిటీని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

జోష్ కోసం రేవంత్ ఫోర్స్! షర్మిల కోసం ప్రచారానికి రెడీ..

హైదరాబాద్, ఫిబ్రవరి 13: ఆంధ్రుల ఆగ్రహంతో.. అంపశయ్యపైకుయ్యో మొర్రో దశలోని కాంగ్రెస్ పార్టీకి వెంటిలేటర్ అవసరమైంది. వైఎస్సార్ తనయ షర్మిల ప్రయత్నంలో కోమా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న స్థితిలో కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ అత్యవసరం. ఇప్పుడు ప్రాణదాత తెలంగాణ కాంగ్రెస్సే. తెలంగాణాలో పదేళ్ల వనవాసం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మంచి ఊపులో ఉంది. డైనమిక్ లీడర్‌గా రేవంత్ రెడ్డి సీఎంగా చెలరేగిపోతున్నారు. ఆయన రెండు నెలల పాలనతో ప్రజల్లో మంచి మార్కులు కొట్టేశారు. అన్నింటికంటే ఎక్కువగా బీఆర్ఎస్‌ని కట్టడి చేసిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఆశలన్నీ తెలంగాణ వైపు మళ్లాయి. ఆ పార్టీకి ఈసారి దక్షిణాది రాష్ట్రాలే అతిపెద్ద అండ కాబోతున్నాయి. కేరళ, కర్నాటక , తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

తమిళనాడులో డీఎంకేతో పొత్తు ఉంది. ఇక తెలంగాణాలో కాంగ్రెస్ పవర్‌లో ఉండడంతో ఏపీలో కూడా ప్రభావంతో పరుగులు పెట్టాలని కాంగ్రెస్ ఆశ పడుతోంది. ఇంకో వైపు వైఎస్సార్ తనయ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ ప్రభావం ఎంతో కొంత మలుపు తీసుకువస్తుందని మరొక ఆశ. ఇపుడు ఏపీకి కావాల్సిన ఇంధనం, ధనం అన్నీ తెలంగాణ నుంచే రావాలి. ఇమేజీ లీడర్ రేవంత్ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోనూ లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. ఏపీలో లోక్ సభతో పాటు శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాంతో ఏపీ విషయంలో కాంగ్రెస్ పెద్దలు రేవంత్ మీద కీలక బాధ్యతలు పెడతారని ప్రచారం జరుగుతోంది.

సీఎం రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ

ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా జనవరి 21న బాధ్యతలు స్వీకరించిన షర్మిల రెండు దఫాలుగా ఏపీలోని అనేక జిల్లాల్లో కలియతిరిగారు. తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలవడం కీలక పరిణామంగా మారింది. ఇటీవల తన కుమారుడి నిశ్చితార్థం ఇన్విటేషన్ ని రేవంత్ రెడ్డిని కలసి ఇచ్చిన షర్మిల.. మరో విడత కలవడంపై ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ రెండు రాష్ట్రాల రాజకీయాల గురించి చర్చించినట్టు తెలుస్తోంది. హై కమాండ్ ఆదేశాలతో షర్మిల కలసి ఉండవచ్చనే భావన ఉంది. .

ఏపీలో రేవంతన్న గళం ..

ఏపీలో రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తే ఎవరికి మేలు ఎవరికి చేటు అన్నది కూడా మరో చర్చ సాగుతోంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నా.. ఆయన ఎక్కువగా టీడీపీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడు. ఏపీలో టీడీపీ ప్రత్యర్థిగా ఉన్న వేళ రేవంత్ రెడ్డి ఆ పార్టీని గట్టిగా విమర్శిస్తారా? అన్నది కూడా ఒక చర్చ. ఏది ఏమైనా షర్మిల మాదిరిగానే నూటికి తొంబై శాతం పైగా వైసీపీని విమర్శిస్తూ ఒక పది శాతం టీడీపీని విమర్శించేలా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉండవచ్చుఅనే భావన కూడా ఉంది. రేవంత్ రెడ్డి ఏపీలో ప్రచారం చేస్తే కాంగ్రెస్ గ్రాఫ్ ఎంతో కొంత పెరిగే అవకాశం ఉంది.

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే తెలంగాణ ఎడారిగా మారుతుంది

–బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లుగా అడ్డుకున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అయితే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేవలం రెండు నెలల్లోని కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని విమర్శించారు.

తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ గళమెత్తిందని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి 'చలో నల్లగొండ' బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ జలాల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు నల్లగొండ జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం తోకముడిచిందని చెప్పారు. అసెంబ్లీలో అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. కృష్ణా నదికింద ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారుతుందన్నారు. కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డి సర్కార్‌కు కనిపించడం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియ చెప్పాల్సిన అవసరం తమపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, వాటిని కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్టాలపై సభలో వివరిస్తారని వెల్లడించారు. తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో దీనిని మరింత ఉధృతం చేస్తామన్నారు.

పెద్దవంగర విద్యార్థులకి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి

మహబూబాబాద్, ఫిబ్రవరి 13:(నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలోని జమాండ్లపల్లి జడ్పిహెచ్ఎన్ పాఠశాలలో జిల్లా స్థాయి ఇంగ్లీషు డ్రామా కాంపిటీషన్ జరిగింది. ఈ పోటీలో జడ్.పి.హెచ్.ఎన్ పెద్ద వంగర విద్యార్థిని విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు.బహుమతిని సాధించిన విద్యార్థులలో 9వ తరగతి ఇంగ్లీష్ మీడియంకి చెందిన ఎండి అప్సర్, ఎస్ చక్రిత, కె.మేఘన మరియు 8 వ తరగతి ఇంగ్లీష్ మీడియం కు చెందిన ఎడవల్లి ఐసు మరియు తిమ్మిడి సాయికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిహెచ్ఎస్ పెద్దవంగర ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎండి తాఖీపాషా గైడ్ టీచరుగా వ్యవహరించడం జరిగింది. బహుమతి సాధించిన విద్యార్థుల విద్యార్థులను గైడ్ టీచర్ను జెడ్పిహెచ్ఎన్ పెద్దవంగర ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ అభినందించారు. మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

స్వామి వివేకానంద సందర్శించిన మెహబూబ్ కాలేజీ పుణ్యక్షేత్రమే : స్వామి బోధమయానంద

హైదరాబాద్, ఫిబ్రవరి 13: స్వామి వివేకానంద 1893 ఫిబ్రవరి 13న సందర్శించిన సికింద్రాబాద్‌లోని మెహబూబ్ కాలేజీ ముమ్మాటికీ పుణ్యక్షేత్రమేనని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద పేర్కొన్నారు. స్వామి వివేకానంద తన జీవితంలోనే తొలిసారి మెహబూబ్ కాలేజీలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆంగ్ల ప్రసంగం చేసి నాటి సభికులను మంత్రముగ్ధులను చేశారని ఆయన గుర్తు చేశారు.మెహబూబ్ కాలేజీలో వివేకానంద చేసిన ప్రసంగం 1893 సెప్టంబర్ 11న చికాగో ప్రసంగం విజయవంతమవడానికి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు . ఈ చారిత్రక ఘట్టానికి తగిన ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 13ను వివేకానంద దేగా గుర్తించాలన్నారు. స్వామి వివేకానంద భాగ్యనగరంలో మొత్తం వారం రోజులు పర్యటించారని, ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో సప్తాహం జరిపితే బాగుంటుందని అన్నారు.

స్వామి వివేకానంద జీవితం నుంచి ఆత్మవిశ్వాసాన్ని అలవరచుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ఎదిగిన 90 శాతం వైకల్యం ఉన్నా చంద్రకాంత్ సాగర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్‌ను రామకృష్ణ మఠం స్వాములు సన్మానించారు. రామకృష్ణ స్వాములు, మెహబూబ్ కాలేజీ, స్కూల్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జయప్రదను అరెస్టు చేయాలంటూ కోర్టు సంచలన ఆదేశాలు

రాంపూర్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సీనియర్ నటి, పొలిటీషియన్ జయప్రద ను అరెస్టు చేయాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టు మంగళవారంనాడు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జయప్రదను అరెస్టు చేసేందుకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేయాలని, ఈనెల 27వ తేదీన కోర్టులో హాజరుపరచాలని సూపరింటెడెంట్ ఆఫ్ పోలీస్ ని కోర్టు ఆదేశించింది. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసులో ఏడోసారి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేసినప్పటికీ సోమవారంనాడు ఆమె కోర్టుకు గైర్హాజరయినట్టు సీనియర్ ప్రాసిక్యూషన్ అధికారి అమర్‌నాథ్ తివారి తెలిపారు. కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన కింద రెండు కేసుల్లో జయప్రద ''పరారీ''లో ఉన్నారు. జయప్రద వివాదంలో చిక్కుకోవడం ఇదే మొదటిసారి కాదు. చెన్నై కోర్టు గత ఏడాది ఒక పాత కేసులో జయప్రదను దోషిగా నిర్ధారిస్తూ 6 నెలల జైలు, రూ.5,000 జరిమానా విధించింది. చెన్నైలోని సొంత థియేటర్ కార్మికులకు ఈఎస్ఐ సొమ్ము చెల్లించలేదనే ఆరోపణలను జయప్రద ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో నిబ్బంది బకాయిలు చెల్లిస్తానని, కేసు కొట్టివేయాలని కోర్టును ఆమె కోరారు. అయితే, కోర్టు ఆమె చేసిన అప్పీల్‌ను తోసిపుచ్చుతూ 6 నెలల జైలు, జరిమానా విధించింది.

యువతే దేశ భవిష్యత్తు.. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా జడ్జి ,సిపి

నిజామాబాద్, ఫిబ్రవరి 13:యువతే దేశ భవిష్యత్తు అలాంటి యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి మంచి భవిష్యత్తును కోల్పోకూడదనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవిం చి వాటిని పాటించాలని సూచించారు. 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని మేఘన ఇన్సిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో ఓరల్ అండ్ మ్యాక్సో ఫేషి యల్ సర్జరీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ హాస్పటల్ నుండి ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానీకి నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల,నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ముఖ్య అతిథి లుగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ హాస్పటల్ నుండి ప్రారంభమై ఆర్.టి.సి బస్టాండ్ తిలక్ గార్డెన్ రైల్వే స్టేషన్ ,ఎన్.టి.ఆర్ చౌరస్తా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది.

సరూర్‌నగర్ చెరువును పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, ఫిబ్రవరి 13: సరూర్‌నగర్ చెరువు ను ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలో ఉండే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి పలు సమస్యలతో పాటు సరూర్ నగర్ చెరువును బ్యూటిఫికేషన్ చేసేందుకు చెరువును పరిశీలించాలని కోరగా జిహెచ్ఎంసి కమిషనర్ వివిధ శాఖల అధికారులు మంగళవారం ఉదయం సరూర్నగర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి సరూర్‌నగర్ చెరువు రెండు జోన్ల పరిధిలో ఉండకుండా ఎల్బీనగర్ పరిధిలో ఉండే విధంగా అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు.

దీంతోపాటు గ్రీన్ పార్క్ కాలనీ చెరువు పరిధిలో లేని సర్వే నెంబర్లకు రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తపో వన్ కాలనీలో మ్యానుఫ్యాక్చర్ జోన్ నుండి తొలగిస్తున్నట్లు కోర్టు ఉత్తర్వులు ఉన్నందున వాటిని పరిశీలించి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. సరూర్నగర్ చెరువు లో పూర్తిగా షిల్టు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. 30 శాతం ఉన్న గుర్రపు డెక్క పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎల్బీనగర్ నియోజకవర్గంతో పాటు సరూర్ నగర్ చెరువు సమస్యలను తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సమస్యలన్నిటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. సరూర్నగర్ చెరువులో దుర్వాసనతో పాటు పేరుకుపోయిన షెల్టును తొలగించనున్నట్లు తెలిపారు.

చార్మినార్ జోన్ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోగల సింగరేణి ఆఫీసర్స్ కాలనీ వాసుల ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ కి చెందిన కె ఆర్ సి రెడ్డి సర్వేశ్వరరావు కమిషనర్ కు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎల్బీనగర్ జోన్ పరిధిలోనికి పూర్తిగా చెరువును అప్పగించనున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన వివరిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు. చెరువు చుట్టూ బండు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని అట్టి పనులను పూర్తి చేయాలని చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి,కోటేశ్వరరావు,ఇరిగేషన్ అధికారి పవన్, డిప్యూటీ కమిషనర్లు దశరథ్,అరుణకుమారి సిటీ ప్లానర్ ప్రసాద్ జిహెచ్ఎంసి ఏ. ఈ విజయ్ కుమార్, శానిటేషన్ డి ఈ వెంకటేశ్వర్లు ఎంటమాలజీ ఎస్ ఇ రజిని, మనమ్మ, గ్రీన్ పార్క్ కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి,టెంపుల్ వైన్ చైర్మన్ బాల్రెడ్డి,శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షులు శివ గౌడ్,తపోవన్ కాలనీ మధు, ప్రసాద్ త్రిమూర్తి కాలనీ సురేష్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్త, జూపల్లి ప్రవీణ్,ప్రవీణ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రోహిత్,నరేందర్ నరేష్,కరుణ్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఇంటికే సమ్మక్క-సారలమ్మ ప్రసాదం.. రేపటినుంచే బుకింగ్స్ !

హైదరాబాద్, ఫిబ్రవరి 13: తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా సమ్మక్క–సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది.

దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను భక్తులకు సంస్థ అందజేయనుంది. మేడారం మహా జాతర ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు జరుగుతుండగా.. ఈ నెల 14 నుంచి 25వ తేది వరకు ఆన్‌లైన్/ఆఫ్ లైన్‌లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది.భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. ప్రత్యేక లింక్, పేటీఎం ఇన్‌సైడర్ యాప్‌లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని ఆర్డర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో భక్తులు తమ చిరునామా, పిన్‌కోడ్, ఫోన్ నంబర్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించింది.రవాణాశాఖ మంత్రి ప్రభాకర్ సూచన మేరకు అమ్మవార్లను దర్శించుకోలేని భక్తులకు ప్రసాదం అందజేయనున్నట్లు ఎండీ వీసీ సజ్జనార్ ఈసందర్భంగా తెలిపారు. ఈ బుకింగ్ సదుపాయం తెలంగాణలో మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. మేడారం జాతర అనంతరం నేరుగా వారి ఇంటికే ప్రసాదాన్ని సంస్థ అందజేస్తుందన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040 -69440069, 040-6 9440000, 040-23450033 సంప్రదించాలని ఆయన సూచించారు.

బహిరంగ సభకు బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

హైదరాబాద్, ఫిబ్రవరి 13: మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల నిర్వహణ బాధ్యత కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు అప్పగించడాన్ని నిరసిస్తూ నల్గొండ జిల్లాలో జరగబోయే బహిరంగ సభకు గద్వాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వేలాదిమంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు బస్సులలో బయలుదేరడం జరిగింది.

ఎమ్మెల్యే కూడా కార్యకర్తలతో కలిసి బస్సులో నల్గొండ సభకు బయలుదేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రములో పదేళ్లు కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ప్రజలందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా రైతాంగానికి నీరు కరెంటు అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కృష్ణ జిల్లా ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు రమేష్ నాయుడు, చక్రధర్ రావు, విక్రమ్ సింహారెడ్డి తూంకృష్ణ రెడ్డి, గద్వాల టౌన్, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పీఎం సూర్య ఘర్' పథకాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పథకం ద్వారా ప్రజలకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యనందించేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్‌లో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. రూ.75వేలకోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు ద్వారా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించడం ద్వారా కోటి ఇండ్లలో వెలుగులు నింపాలని లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు.

పథకం కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ నుంచి రాయితీతో కూడిన బ్యాంకుల రుణాలు పొందవచ్చని.. వీటితో ప్రజలపై ఎలాంటి వ్యయభా రంపడకుండా కేంద్రం భరోసా ఇస్తుందన్నారు. స్టేక్ హోల్డర్లందరూ జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏకీకృతం చేయబడతారని, ఇది సౌలభ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందన్నారు. పథకానికి క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించేందుకు పట్టణ స్థానిక సంస్థలకు, పంచాయతీలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, పంచాయతీలు తమ పరిధిలో రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. 'సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం' మంటూ పిలుపునిచ్చారు. గృహ వినియోగ దారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఇందుకోసం pmsuryaghar. gov.in లో దరఖాస్తు చేస్తు చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఇటీవల బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పథ కాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా నేపథ్యంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రూఫ్‌టాప్ సిస్టమ్ బిగింపు ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా 15వేల నుంచి 18వేల వరకు ఆదా అవుతుందని, వినియోగించు కోగా విద్యుత్ మిగిలితే.. పంపిణీ సంస్థలకు విక్రయించుకోవచ్చని బడ్జెట్ ప్రసంగంలో కేంద్రం మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో 40 మంది మున్సిపల్ కమిషర్ల బదిలీ

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. మొన్న రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేసింది. నిన్న ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్ల ను బదిలీ చేసింది. తాజాగా ప్రభుత్వం రాష్ట్రంలో 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది. రేపటిలోగా ఆయా ప్రాంతాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీచేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

పదేళ్లు ఆపితే..పది రోజులలో అప్పగించేశారు ..

- కాంగ్రెస్ పై కడియం ఫైర్..

హైదరాబాద్, ఫిబ్రవరి 13: తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లుగా అడ్డుకున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అయితే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేవలం రెండు నెలల్లోని కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ గళమెత్తిందని చెప్పారు.

తెలంగాణ భవన్ నుంచి 'ఛలో నల్లగొండ' బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, నదీ జలాల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు నల్లగొం జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం తోకముడిచిందని చెప్పారు. అసెంబ్లీలో అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. కృష్ణా నది కింద ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారుతుందన్నారు. కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు.

బస్సులలో బయలుదేరిన కేటీఆర్ ,హరీష్ లు..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,కడియం శ్రీహరి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి "చలో నల్లగొండ సభ"కు బస్సులో బయలుదేరి వెళ్లారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సీపీ

మెడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలనకై కాళేశ్వరంకు బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గమధ్యంలోని ఎన్.ఎస్.ఆర్ హోటల్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కను అందజేశారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎంపీ బాపురావు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13:ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని అదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో ఐదు లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

అంతకు ముందు ఈనెల 14న అయోధ్యలోని రాముని దర్శనానికి వెళ్లనున్న పలువురిని శాలువాతో సన్మానించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రైలును మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలి- పులిమామిడి రాజు

సంగారెడ్డి, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కమిటీ, వివిధ నియోజకవర్గ ఇంచార్జిల ఆధ్వర్యంలో మియాపూర్ నుండి సంగారెడ్డివరకు మెట్రోరైలు పొడిగించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పులిమామిడి రాజు మాట్లాడుతూ నిత్యం సంగారెడ్డి ప్రాంతం నుండి ప్రజలు ఉద్యోగలు దినసారి కూలిలు హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతీలకి నిరంతరం ప్రయాణం కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలును మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు.

కర్ణాటకలో పట్టుబడిన రూ.42 కోట్లు.. ఏపీకి లింకులు !

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:మనీ లాండరింగ్‌కు సంబంధించిన ఒక కేసులో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశాలలో జరిపిన సోదాలలో లెక్కల్లో చూపని రూ.31 లక్షల నగదు, అత్యంత విలువైన అనేక కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. సూర్య నారాయణ రెడ్డి, భరత్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులపై పిఎంఎల్ఎలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇడి తెలిపింది. కర్ణాటకలోని బళ్లారిలో నమోదైన ఒక ఎఫ్ఐఆర్ ఆధారంగా ఫిబ్రవరి 10న సోదాలు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో ఈడి తెలిపింది.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు దాదాపు రూ.42 కోట్ల నగదును సమీకించిన భరత్ రెడ్డి చట్ట వ్యతిరేక కార్యకలాపాల కోసం ఈ నిధులను వినియోగించినట్లు తమకు కీలక ఆధారాలు లభించాయని ఇడి తెలిపింది. తాము జరిపిన సోదాలలో అత్యంత కీలకమైన పత్రాలు, వ్యాపార రికార్డులు, స్థిర చరాస్తులకు చెందిన వివరాలు లభించాయని తెలిపింది. వీటితోపాటు రూ. 31 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఇడి వివరించింది.

ఆకాష్ బైజూస్ జాతీయ టాప్ స్కోరర్‌గా నిలిచిన రిషి శేఖర్ శుక్లా

హైదరాబాద్, ఫిబ్రవరి 13: జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఈఈ) మెయిన్ 2024 మొదటి సెషన్‌లో 100 పర్సంటైల్ ను హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి రిషి శేఖర్ శుక్లా సాధించినట్లు ఆకాష్ బైజూస్ సగర్వంగా వెల్లడించింది. అతను సాధించిన ఈ విజయం అతన్ని జాతీయంగా, తెలంగాణ రాష్ట్రంలో ఇన్స్టిట్యూట్ పరంగా అత్యధిక స్కోరర్‌గా నిలబెట్టడమే కాకుండా భారతదేశంలోని అత్యంత కఠినమైన పోటీ పరీక్షల్లో ఒకటైన జేఈఈ లో టాప్ స్కోరర్ గా నిలవటంలో అతని తిరుగులేని నిబద్ధత, విద్యా నైపుణ్యాన్ని కూడా నొక్కి చెబుతుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ సంవత్సరం ఇంజినీరింగ్ కోసం షెడ్యూల్ చేయబడిన రెండు జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లలో మొదటి దాని ఫలితాలు వెల్లడించింది.

ఈసందర్భంగా రిషి శేఖర్ శుక్లా ఆకాష్ బైజూస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని విధాలా తనకు సహాయ పడినందుకు ఆకాష్ కు ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలిపాడు. ఇన్స్టిట్యూట్ సమగ్ర కంటెంట్, కోచింగ్ లేకుండా, తక్కువ వ్యవధిలో అనేక సబ్జెక్టుల కాన్సెప్ట్ లపై పట్టు సాధించడం అసంభవన్నాడు. రిషి శేఖర్ శుక్లాను అభినందించిన ఆకాష్ బైజూస్ రీజనల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ? రిషి శేఖర్ శుక్లా ఆదర్శప్రాయమైన విజయం, విద్యార్థులకు సమగ్ర కోచింగ్, వినూత్న అభ్యాస పరిష్కారాలతో సాధికారత కల్పించేందుకు, తద్వారా పోటీ పరీక్షల్లో రాణించేలా చేయడంలో ఆకాష్ బైజూస్ నిబద్ధతను ఉదాహరిస్తుందన్నారు. తదుపరి ప్రయత్నంతో పాటు అతని భవిష్యత్ ప్రయత్నాల్లో మరిన్ని విజయాలను సాధించాలని తాము అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.కింగ్స్ !

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, ఫిబ్రవరి 13: ఈనెల 16న రథసప్తమి సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసిన అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

తిరుమంజనం సందర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం , ఊంజల్‌సేవలను రద్దు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన భక్తురాలు స్వర్ణకుమారి అందించిన వరదాల సెట్‌ను ఆలయంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో విజివో బాలిరెడ్డి, ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శేషగిరి, ఎవిఎస్వో శైలేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్నారం మార్కెట్ కమిటీ పాలకవర్గం రద్దు

జన్నారం, ఫిబ్రవరి 13: మంచిర్యాల జిల్లా జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని మంగళవారం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ కమిటీని 2022, ఆగస్టు 8న అప్పటి బి.ఆర్.ఎ స్ ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, గిడ్డంగుల మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ప్రభు త్వం రద్దు చేసింది.కమిటీ అధ్యక్షు రాలుగా సేపతి పద్మ బుచ్చన్న, సభ్యు లుగా ఎస్.భరత్ కుమార్, అన్నే కాంతామని, ఎం.డి రజాక్, గర్రిపెల్లి హరీష్ గౌడ్, మెంగని వెంకటేష్, యశోద భాస్కర్, భరత్ కుమార్, నర్సాగౌడ్, ముమ్మాటి సంతోష్ కుమార్, పి.రాయమల్లు, జక్కు శ్రీనివాస్, ఎర్ర సునీతతో పాటు 18మంది సభ్యుల కమిటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు అధ్యక్షురాలు పద్మ బుచ్చన్న సాయంత్రం తెలిపారు.

టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 13: అధిక నాణ్యత గల నిర్మాణ పరికరాలు అందించడంలో పేరెన్నికగన్న టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్‌ను హైదరాబాదులోని హైందవ గౌరిక్ కన్వెన్షన్‌లో టాటా హిటాచీ, రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అధీకృత డీలర్ పార్టనర్) సీనియర్ మేనేజ్‌మెంట్, కస్టమర్ల సమక్షంలో సోమవారం విడుదల చేశారు. ఇది తవ్వకంలో శ్రేష్టమైనది. విశ్వసనీయత కలది.

ఈ సందర్భంగా టాటా హిటాచీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ బీకేఆర్ ప్రసాద్ మాట్లాడుతూ టాటా హిటాచీ ఉత్పత్తులకు ఇది అద్భుతమైన జోడింపు అన్నారు. కంపెనీ అచంచలమైన నిబద్ధతకు, క్రాఫ్టింగ్‌లో అంకితభావానికి నిదర్శనమన్నారు. ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ పరిశ్రమ ప్రమాణాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. శ్రేష్ఠతకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుందన్నారు.

అధునాతన ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ దాని వారసత్వాన్ని కొనసాగిస్తుందన్నారు. మన్నిక, సామర్థ్యంతో అప్‌గ్రేడ్ చేసిన యంత్రం విభిన్న నిర్మాణ అవసరాలకు నమ్మదగినదిగా ఉందన్నారు. వినూత్న పరిష్కారంగా ప్రైమ్ కీర్తికి పునాది వేసిందని తెలిపారు. కొత్త, మెరుగైన ఇంజిన్ కలదన్నారు. ఐక్యూహెచ్ఎస్ అధునాతన హైడ్రాలిక్ సిస్టమ్, బహుళ మోడ్ ఎంపికలతో ఉందన్నారు. మెరుగైన ఆపరేటర్ సీటు, మల్టీకలర్ ఎల్సీడీ మానిటర్ ఉన్నాయన్నారు. 30 శాతం మృదువైన ఆపరేటింగ్ లివర్లు, కొత్త ఆడియో ప్లేయర్‌తో ఉందన్నారు. ఇన్‌సైట్ (టెలిమాటిక్ సూట్), 4జీ కనెక్టివిటీతో లభిస్తుందన్నారు.

తెలంగాణలో ప్రతి ఇంచు మీద కేసీఆర్‌కు అవగాహన ఉంది : నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 13: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణలో ప్రతి ఇంచు మీద సమగ్రమైన అవగాహన ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం చలో నల్లగొండ బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. నీటిని ఎక్కడి నుంచి ఎక్కడికి మళ్లించాలో ప్రాజెక్ట్ ఎక్కడ నిర్మించాలో కేసీఆర్‌కు బాగా తెలుసన్నారు. కృష్ణానదీ జలాల్లో న్యాయమైన వాటా కోసం గొంతెత్తి నినదించిన ఏకైక తెలంగాణ నాయకుడు కేసీఆరేనని స్పష్టం చేశారు.కాగా, నల్లగొండ పట్టణ శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకు అనుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో బీఆర్ఎస్ సభ నిర్వహిసున్నది. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో 300 మంది కూర్చునేలా విశాలమైన వేదికను నిర్మించారు. వేదికకు ఎదురుగా వీఐపీ, మీడియా గ్యాలరీలను నిర్మించారు. వాటి వెనుక ప్రజలు కూర్చునేలా ప్రత్యేకంగా పలు గ్యాలరీలను ఏర్పాటుచేశారు.

బాదంపప్పులతో ఈ వాలెంటైన్స్ డేని వేడుక చేసుకోండి..



హైదరాబాద్, ఫిబ్రవరి 13: ప్రేమ సీజన్ సమీపిస్తున్నందున, ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా బాదం పప్పులతో వేడుక చేసుకోండి. మీరు అభిమానించే ప్రత్యేక వ్యక్తికి అందించే కొన్ని ఆరోగ్యకరమైన ఇంకా ప్రత్యేకమైన బహుమతులలో బాదం ఒకటి కావచ్చు.ఈ సందర్భంగా బాదం ప్రాముఖ్యత గురించి బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ తన వరకూ వాలెంటైన్స్ డే అనేది ప్రేమను వ్యక్త పరచడానికి మించినదన్నారు. ఇది నా ప్రియమైన వారి ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపటంలో ఇది కనిపిస్తుందన్నారు. జింక్, ప్రొటీన్, విటమిన్ ఇ, మరిన్ని వంటి 15 పోషకాల మూలమైన బాదం అని అన్నారు. ఢిల్లీలోని మాక్స్ హెల్త్‌కేర్‌లో డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ తాను తన ఖాతాదారులకు వారి రెగ్యులర్ డైట్‌లో కొన్ని బాదంపప్పులను చేర్చుకోవాలని సలహా ఇస్తున్నానన్నారు. బాదంలు మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా నిర్వహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.

ఫిట్‌నెస్ అండ్ సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ? బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయన్నారు. ప్రోటీన్ గొప్ప మూలం బాదం అన్నారు. అందువల్ల మీ ప్రియమైన వారికి క్యూరేటెడ్ బాదం పెట్టె ఇవ్వడం బహుమతి మాత్రమే కాదు, ఆరోగ్యవంతమైన పెట్టుబడి అన్నారు. న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ? క్యూరేటెడ్ బాదం బాక్సును బహుమతిగా ఇవ్వడం మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చేయవలసిన పని అని, బాదం పప్పులు రుచికరమైన, పోషకమైన అల్పాహారం మాత్రమే కాదు, ఇవి గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తాయన్నారు.

ప్రముఖ కన్నడ నటి ప్రణీత సుభాష్ మాట్లాడుతూ బాదంపప్పును బహుమతిగా ఇవ్వడం ఏ సందర్భంలోనైనా అర్థవంతమైన ఎంపిక అని తాను నమ్ముతున్నానన్నారు. బాదం పప్పులను సౌకర్యవంతంగా తీసుకెళ్లవచ్చు, తాను ఆకలితో ఉన్నప్పుడల్లా బాదం తీసుకుంటానని అన్నారు. కాబట్టి, ఈ వాలెంటైన్స్ డే కు ఆలోచనాత్మకమైన ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకోండన్నారు.

కారు ఢీకొని..చుక్కల జింక మృతి

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13: మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణ్యంలోని పైడిపల్లి గ్రామ సమీపాన మంగళవారం ప్రధాన రహదారిపై కారు ఢీకొన్న ప్రమాదంలో కృష్ణ చుక్కల జింక చికిత్స పొందుతూ మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక రేంజ్ ఆఫీసర్ హఫీజోద్దీన్ తెలిపారు. ఆ జింకను ఢీకొన్న ఎపి 15 ఎపి 3003 నెంబర్ గల కారును స్వాధీనం చేసుకుని, సొంత పూచికత్తుపై వదిలేశామన్నారు.

జైపూర్ కు చెందిన ఓ పత్రిక విలేఖరి తన కుటుంబ సభ్యులతో అదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతరకు వెళుతుండగా ప్రమాదం జరిగిందన్నారు. ఆ జింక మృతదేహాన్ని ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు శ్రావంతి, వెంకటేష్, రైమోద్దీన్లు స్వాధీనం చేసుకొని స్థానిక అడవిలో గోతితవ్వి పాతిపెట్టినట్లు ఆయన తెలిపారు.

Printed, Published andowned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.